


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 01-03-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 150 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ మా అభిమతం

### ప్రధాని నరేంద్ర మోదీ



అలహాబాద్: దేశంలోని ప్రతి వ్యక్తికీ ప్రయోజనం, న్యాయం చేయడం ప్రభుత్వ కనీస బాధ్యత అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అన్న నినాదానికి అదే అర్థమని తెలిపారు. వీటిని మూలంగా చేసుకొని తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రకటించారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో శనివారం జరిగిన సామాజిక్ అధికారితా శిబిర్‌లో ఆయన పాల్గొన్నారు. వికలాంగులకు అవసరమైన పరికరాలను బహూకరించారు. దేశంలోని 130 కోట్ల మందికి సేవ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ప్రకటించారు. గత ప్రభుత్వాలు దివ్యాంగుల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో దివ్యాంగులకు చేయూత నివ్వడానికి 9,000 క్యాంపులను ఏర్పాటు చేశామని, గత ప్రభుత్వాల కంటే రెండింతల నిధులను సైతం విడుదల చేశామని అన్నారు. ఓ సంస్కృత శ్లోకంలోని చివరి పాదాలను ఉచ్చరిస్తూ తరువాయి 2లో..

## సీఎం జగన్‌తో ముకేష్ అంబానీ భేటీ

- ఏపీలో పరిశ్రమల ఏర్పాటుపై చర్చ
- పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ నిర్మూలన
- వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం
- ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో భేటీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ భేటీ అయ్యారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ సమావేశం జరిగింది. ఏపీలో పరిశ్రమల ఏర్పాటు అంశంపై సీఎం జగన్‌తో ముకేష్ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా వారికి జగన్ సాదర స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్‌కు ముఖేష్ అంబానీ అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత తరువాయి 2లో..

## విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే చూస్తూ

# ఊరుకునేది లేదు

- విశాఖ ప్రజలు అసాంఘిక శక్తులుగా కనిపిస్తున్నారా?
- సీఎం జగన్ డైరెక్షన్‌లో, విజయసాయిరెడ్డి ఆదేశాలతో దాడులు చేస్తున్నారనడం అవాస్తవం
- చంద్రబాబును అడ్డుకునేంత దౌర్భాగ్యం వైకాపాకు లేదు
- ఈ ప్రాంత ప్రజలు ఎంతటి సౌమ్యులో అంతటి పోరాటయోధులు
- రాష్ట్రం వీడిపోవడానికి ప్రధాన కారణం టీడీపీయే
- వైఎస్ఆర్ సీపీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖ సిటీః కుటిల రాజకీయాలతో అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగాని, ఆ పార్టీ వ్యక్తులు గాని విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీసే విధంగా ప్రకటనలు చేసినా, చర్యలు చేపట్టినా చూస్తూ ఊరుకునేది లేదని వైఎస్ఆర్ సీపీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా తరువాయి 2లో..

## విశాఖ ఘటనపై గవర్నర్‌కు తెదేపా ఫిర్యాదు

అమరావతి : విశాఖలో చంద్రబాబు పర్యటన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరు పై తెదేపా ప్రతినిధుల బృందం శనివారం ఉదయం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందనను కలిసి వినతిపత్రం - అందజేసింది. గవర్నర్‌ను కలిసిన అనంతరం సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో - అరాచక పాలన సాగుతోందన్నారు. రాచరిక ప్రభుత్వం అధికారంలో ఉందనడానికి విశాఖ ఘటనే నిదర్శనమన్నారు. చంద్రబాబు ప్రజా చైతన్య యాత్రకు పోలీసులు అనుమతి ఇచ్చినా... పర్యటనను అడ్డుకోవాలని మంత్రి అవంతితో కలిసి మరో మంత్రి బొత్స పిలుపునిచ్చారని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడటంలో ప్రభుత్వం ఘోరంగా తరువాయి 2లో..

## ప్రకృతి ప్రసాదించిన వరం అరకు

### అభివృద్ధి పట్ల గిరిజనులకు అవగాహన అవసరం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అరుకు : గిరిజన ప్రాంతాలకు నిధులతో పాటు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడం ప్రధానమని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం అరకులోయలో అరకు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై తుడుము మ్రోగించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాడేరు ప్రకృతి ప్రసాదించిన వరమని అన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఏజెన్సీ ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు. మంత్రివర్గ నియామకంలో తొలిసారి ఒక గిరిజన మహిళకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని అన్నారు. ఈసారి అరక ఉత్సవాన్ని నిర్వహించిన మాదిరిగానే కాకుండా వచ్చే సంవత్సరం నుంచి లక్ష మందితో ఈ ఉత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. వచ్చే సంవత్సరం నిర్వహించనున్న అరకు ఉత్సవానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి తప్పక వస్తారని మంత్రి అన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమానికి జగనన్న పెద్దపీట వేస్తున్నారన్నారు. పరిపాలన వికేంద్రీకరణతోనే రాష్ట్రం అబివృద్ధి చెందుతుందని, అందుకే మూడు చోట్ల రాజధానులను ప్రకటించి ఉత్తరాంధ్ర సహా తూర్పు, పశ్చిమ గోదావరి ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకే విశాఖను క్యాపిటల్ రాజధానిగా ప్రకటించారని అన్నారు. దీంతో గిరిజనులకు కూడా ఎంతో మేలు జరగగలదని అన్నారు. అరకు ఉత్సవ్‌లో మొట్టమొదటి సారిగా బోండా జాతి ప్రజలు నృత్యాన్ని ప్రదర్శించారని తెలిపారు.

రాష్ట్రంలో గిరిజనాభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఎన్ని నిధులు విడుదల చేసినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టినప్పటికీ అమాయకులైన గిరిజనులకు పథకాల పట్ల తరువాయి 8లో..




## టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం..

### అలిపిరివద్ద వాహనాల ఎంట్రీ టోల్‌ఫీజు పెంపు

### తిరుమల వెళ్లే భక్తులకు ఒకింత షాక్

తిరుమల : వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన టీటీడీ పాలకమండలి. 2020-21 సంవత్సరానికిగాను 3309 కోట్ల అంచనాలతో బడ్జెట్. అలిపిరి టోల్‌గేట్ ఫీజులకు సంబంధించిక కీలక నిర్ణయం. టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం.. తిరుమల వెళ్లే భక్తులకు ఒకింత షాక్ టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోద ముద్ర పడింది. శనివారం జరిగిన పాలకమండలి సమావేశంలో 2020-21 సంవత్సరానికిగాను 3309 కోట్ల అంచనాలతో తరువాయి 2లో..



## విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే చూస్తూ

# ఊరుకునేది లేదు

( మొదటి పేజీ తరువాయి )

సమావేశంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న విశాఖపట్టణం పేరు ప్రఖ్యాతులను కించపరిచే విధంగా టీడీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు.

ఇటీవల విశాఖ విమానాశ్రయంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును వైఎస్ఆర్ సీపీ శ్రేణులు ఎవరూ అడ్డుకోలేదని, నగరానికి చెందిన పలు ప్రజా సంఘాల నాయకులు, విశాఖ ప్రజలు విశాఖ విమానాశ్రయానికి చేరుకుని విశాఖ రాజధానిగా ప్రకటనను స్వాగతించాలని శాంతియుతంగా చంద్రబాబును కోరారని, అక్కడ ఉన్న టీడీపీ శ్రేణులు జై అమరావతి.. జైజై అమరావతి అనే నినాదాలు చేయడంతో ఒక్కసారిగా ప్రజా సంఘాల నాయకుల ఆగ్రహంతో చంద్రబాబు కాన్వాయ్‌ను నిలువరించారే తప్ప ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు.

టీడీపీ శ్రేణులు ప్రజా సంఘాల నాయకులపైనా, ప్రజలపైనా దాడి చేయడంతోనే ఒక్కసారిగా అలజడి రేగిందని వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అలజడిలో పలు ప్రజా సంఘాల ప్రతినిధులకు, ప్రజలకు పోలీసులు నిలువరించే సమయంలో చిన్నపాటి గాయాలపాలయ్యారు. ప్రజాసంఘాల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే టీడీపీ పెద్దలు వెనుదిరిగారని ఆయన అన్నారు. అనంతరం ప్రజాగ్రహానికి గురైన టీడీపీ శ్రేణులు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంపైన, సీఎం జగన్ మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డిలపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్‌లో, విజయసాయి రెడ్డి ఆదేశాలతోనే చంద్రబాబు వాహనంపై దాడి చేశారనడం అవాస్తవమని అన్నారు. ప్రజాసంఘాల నాయకులను కిరాయి వ్యక్తులని అనడం, రాయలసీమ నుండి గూండాలను తీసుకువచ్చామనడం అవాస్తవమని పేర్కొన్నారు.

విమానాశ్రయంలో జరిగిన సంఘటన మొత్తం వీడియో ఫుటేజ్‌లను సంబంధిత అధికారులు పరిశీలన చేసి బయటవ్యక్తులెవరైనా (విశాఖ వాస్తవ్యులు కాకుండా మరెవరైనా) ఉంటే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

ముఖ్యంగా విశాఖను పరిపాలనా రాజధానిగా ఏర్పాటు చేస్తే వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు కూడా అభివృద్ధి పథంలో నడిచి, వలసలు తగ్గి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, ప్రజలు ఈ ప్రాంతాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలియజేశారు.

భావితరాల భవిష్యత్తు కోసమే మేమీ పోరాటాలు చేస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తెలియజేస్తున్నారని వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత కలిగి, మూడు దఫాలుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలకు పాల్పడడం విడ్డూరమన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, జగన్ నిర్ణయాలను స్వాగతించడం మాని స్వలాభం కోసమే తనవారి రియల్ వ్యాపారాల కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న దుర్యోధన పాత్రను ప్రజలు హర్షించడం లేదన్నారు. జై అమరావతి నినాదంతో చంద్రబాబు నాయుడు ఎన్ని దఫాలుగా విశాఖ పర్యటనకు వచ్చినా, వెనుదిరగాలే తప్ప పర్యటనను కొనసాగించే ప్రసక్తే లేదని వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ ప్రాంత ప్రజలు ఎంత సౌమ్యులో, వారి మనోభావాలను రెచ్చగొడితే ఒక్కొక్కరూ ఉగ్ర నారసింహులౌతారని ఆయన అన్నారు.

విశాఖ ప్రాంత ప్రజలు రాజధాని కోరుకోవడం లేదని పచ్చ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రకటించిన తరువాత విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు లక్షలాదిమందిగా విమానాశ్రాయనికి తరలివచ్చి నగరమంతా మానవహారం నిర్వహించి, పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికిన విషయాన్ని టీడీపీ పెద్దలు గ్రహించాలని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, ఆంధ్రా అనే విభేదాలు లేకుండా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉన్న రాష్ట్రాన్ని కొందరు స్వార్థప్రయోజనాల కోసం విభజిస్తుంటే ఆనాటి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ఢిల్లీ పెద్దలతో చేతులు కలిపి వారికి మద్దతు పలికి రాష్ట్రం విడిపోవడానికి ప్రధాన కారణమయ్యారని విమర్శించారు. మీలో మార్పు రాకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీపై ఎంత వ్యతిరేకతతో ఉన్నారో ఇంకా అర్థం కాలేదా చంద్రబాబూ అంటూ ఆయన ప్రశ్నించారు.

### మంత్రి అవంతిని దూషించడం హాస్యాస్పదం

నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారుపేరైన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్‌పై దూషణభూషణలు చేయడం టీడీపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు తగదని వంశీకృష్ణ శ్రీనివాస్ ఆరోపించారు.

మంత్రి అవంతి శ్రీనివాస్ ఉత్తరాంధ్ర ప్రాంత వాసి కాదని, విశాఖ అభివృద్ధిపై తనకు చిత్తశుద్ధి లేదని ఆరోపణలు చేయడం చేతకానితనమని ఎద్దేవా చేశారు. అవంతి శ్రీనివాస్ విద్యావేత్తగా విద్యా సంస్థలు స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో ఉన్నత విద్యనందిస్తున్నారని వంశీకృష్ణ గుర్తు చేశారు. విశాఖలో టీడీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గీతం సంస్థల అధినేత శ్రీభరత్ బయటిప్రాంత వాసులు కాదా అని ప్రశ్నించారు.

టీడీపీ ప్రభుత్వం హయాంలో విశాఖపట్నం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉంటే అభివృద్ధిని విస్మరించి పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకుంటూ నిత్యం వార్తల్లోకెక్కడం జగమెరిగిన సత్యమని వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న వైకాపా స్థానిక మంత్రిని విమర్శించే నైతిక హక్కు టీడీపీకి లేదని, మున్ముందు తప్పుడు విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోలా గురువులు, అదనపు కార్యదర్శి పేర్ల విజయచంద్ర, పార్టీ నాయకులు సతీష్ వర్మ, మత్స్యకారుల సంఘం నాయకుడు వాసుపల్లి జానకీరామ్ మరియు పలు అనుబంధ సంఘాల నాయకులు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీలకు విద్యుత్ రాయితీలు పరిమితం పై ధర్నా




నర్సీపట్నం : ఎస్సీ, ఎస్టీలకి ఇస్తున్న విద్యుత్ రాయితీలు కొంత వరకే పరిమితం చేస్తామని గ్రామాల వారికి, పట్నం ఎస్సీ, ఎస్టీలకు ఉండదని ప్రభుత్వం ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాయి విద్యుత్ రాయితీ ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్లు ప్రాంతాల వారిగా ఇస్తామనడం అన్యాయ మన్నారు. అన్ని ప్రాంతాల ఎస్సీ ఎస్టీలకు విద్యుత్ 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు కొనసాగింపు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ ఎస్టీ బిసి వర్గాలకు రిజర్వేషన్ కొనసాగింపు చేయాలని పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రావాడ అప్పారావు, పి.రాజు దిలీప్ పాల్గొన్నారు.

## మతోన్మాదుల చేతిలో హత్యచేయబడిన

# భారతీయులకు నివాళి

### లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

పెద్దాపురం : మతోన్మాదుల చేతిలో దారుణ హత్యలకు గురై ప్రాణాలు విడిచిన 42 మంది కి నివాళ్ళు అర్పిస్తూ లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్ లోని వేములవారి సెంటర్ నుండి మున్సిపల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు దువ్వా శేషబాబ్జి ప్రసంగించారు. డిల్లీలో కేంద్ర పరిపాలకుల కనుసన్నలోనే డిల్లీలో ప్రజలపైన దాడి జరిగిందని అన్నారు. పోలీసు వ్యవస్దను తన అధికారిక మార్బలంతో దాడులకు ఉపయోగిస్తున్నారు. మ్జెడీ షాలు దాడులను ప్రేరేమించారని అన్నారు. బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలపై తక్షణం అరెస్టు చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పోలీసు వ్యవస్థను ఆదేశించిన మరుక్షణం ఆయనను వేరే ప్రాంతానికి బదిలి చేసారని అన్నారు. ఒక సామాజిక తరగతికి చెందిన ప్రజలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని అన్నారు. డిల్లీలో అన్ని మతాల ప్రజలు ఐక్యంగా ఉండి దాడులను ఎదుర్కొన్నారని అన్నారు. సిక్కులు ముస్లింలకు, దాడులకు గురైన వారికి గురుద్వారాల్లో తలుపులు తెరచి ఆశ్రయం ఇవ్వడం చాలా మంచి పరిణామం అన్నారు. భారతీయులందరూ సమానమే అని భావిటచే వారందరూ బిజెపి ఆర్.ఎస్.ఎస్ ను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

దాడుల్లో మృతి చెందిన వారందరికి న్యాయం చేయడం అంటే మనందరం కలిసి ఉండడమే అన్నారు. ఈ కార్యక్రమంలో బళ్ళమూడి సూర్యానారాయణ, రిటైర్డ్ లెక్చరర్ ముస్తఫా, ఐద్వా పట్టణ కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ ముక్తార్ ఆలీ, కో కన్వీనర్ సరెళ్ల ప్రవీణ్, సిరపురపు శ్రీనివాస్, రఫీ, సయ్యద్ ఖదర్, ఎమ్.డి.జానీ, ఎమ్.ఎల్.ఆలీ బ్రదర్స్, గౌస్, రజాక్, ఎస్.కె.బాబ్జి, గబ్బర్ ఖాన్, రొంగల వీర్రాజు, సావిత్రి, ఆర్.సుబ్బలక్ష్మి, బళ్ళ నాగమణి, వై.రమేష్, చింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగ, గడిగట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి ఇంజనీరింగ్ లో క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు



విశాఖపట్నం : మహా విశాఖ 4వ వార్డ్ పరిధి గాయత్రీ ఇంజనీరింగ్ కళాశాల లో సాంస్కృతిక మరియు క్రీడలు దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు. కళారత్న డా.మీగడ రామలింగ స్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యతో పాటు ఆట పాటల్లో కూడా రాణించాలని సూచించారు. అత్యంత ప్రతిభ కనబరిచే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. అలాగే తెలుగువారికి శతకాలు బంగారు పథకాలు అని అభివర్ణించారు, ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు, అనంతరం అకడమిక్ టాపర్ జి.వెంకటేష్ ను అభినందించారు. అలాగే కళాశాల ప్రాంగణంలో ఉదయం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ ఎస్ అచ్యుత్ రామమ్ చేతుల మీదగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ తత్వాన్ని కలిగి ఉండాలని అప్పుడే ఆశించిన స్థానాలకు చేరుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.పి సోమరాజు, ప్రిన్సిపల్ డా. ఏ బి కె రావు,డీన్ డా.భాను, డా.బి వి రమణ మూర్తి, డా.రాఘవ, ఇతర విభాగ అధిపతి లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నృత్య, నాటక ప్రదర్శనలు అలరించాయి.

## ఆదిత్యుని దర్శించుకున్న ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం : ఇళ్ల స్థలాల ప్రత్యేక అధికారి కె.ధనుంజయరెడ్డి అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ బృందం ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలంకరణ, దుశ్సాలువతో సత్కరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేక అధికారికి అందజేసారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు, శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి యం.వి.రమణ, జిల్లా పర్యాటక అధికారి యన్.నారాయణరావు, పట్టణ పేదరిక నిర్మూలన పథకం ( మెప్మా) పథక సంచాలకులు యం.కిరణ్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీనివాసరావు, జిల్లా చీఫ్ కోచ్ బి.శ్రీనివాసకుమార్, ఏ.పి.స్కిల్ డెవలప్ మెంట్ మేనేజర్ గోవిందరావు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ మా అభిమతం

కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. లోకాస్సమస్త సుఖినో భవంతు అని పఠిస్తూ... దేశంలోని ప్రతీ వ్యక్తికి ప్రభుత్వంతో లాభం, ప్రయోజనం చేకూరాలని, ప్రతి వ్యక్తికీ న్యాయం జరగాలని దీని అర్థమని తెలిపారు. వీటి ఆధారంగానే ముందుకు సాగుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలను ప్రతి వ్యక్తి అందిపుచ్చుకొని, ప్రతి పౌరుడూ సుఖ సంతోషాలతో జీవించాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని నరేంద్ర మోదీ తెలిపారు.

## విశాఖ ఘటనపై గవర్నర్‌కు తెదేపా ఫిర్యాదు

విఫలమైందని ఆరోపించారు. చంద్రబాబు చేపట్టే ప్రజా చైతన్య యాత్ర కొనసాగనివ్వకూడదని డీజీపీకి జగన్‌ఆదేశాలిచ్చారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు విశాఖ పర్యటనకు ముందు రోజు సీఎం జగన్ తో డీజీపీ ఎందుకు సమావేశమయ్యారని నిలదీశారు. ఈ విషయాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని. విశాఖ ఘటనకు సంబంధించిన వివరాలు తనకు తెలుసని గవర్నర్ చెప్పారని వర్ల రామయ్య తెలిపారు.

మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు విశాఖ పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. చంద్రబాబును అడ్డుకున్నది విశాఖ ప్రజలు కాదని, 13 జిల్లాల నుంచి వచ్చిన వైసీపీ గూండాలని విమర్శించారు. రేప్ కేసులు. చీటింగ్ కేసులో ముద్దాయిలు విశాఖలో చంద్రబాబును - అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తోన్న పోలీసు అధికారులు సమాధానం చెప్పుకునే రోజు వస్తుందన్నారు. హుద్ హూద్ ఘటనతో నష్టపోయిన విశాఖను చంద్రబాబే ఆదుకున్నారని విశాఖ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ... పరిపాలన చేతకాని ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఎందుకూ పనికి రాని వ్యవస్థగా మార్చిందని విమర్శించారు. పోలీసులు నేమ్ ప్లేటు తీసేసి రావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. విశాఖ ఘటనలో కిరాయి గుండాలకు పోలీసులు సహకరించారని ఆరోపించారు.

## టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం..

బడ్జెట్‌కు ఓకే చెప్పగా.. గత ఏడాది కంటే రూ. 66 కోట్ల మేర టీటీడీ బడ్జెట్ పెరిగింది. అలాగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. వీటిలో ప్రధానంగా అలిపిరి దగ్గర వాహనాల ఎంట్రీ టోల్ ఫీజు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. టూ వీలర్‌కు టోల్ ఫీజును మినహాయించి.. కార్లు, జీపులకు రూ.50.. బస్సు, లారీలకు రూ.100.. భారీ వాహనాలకు రూ.200 వసూలు చేయనున్నారు.

తిరుమల బూంది పోటులో అగ్నిప్రమాదాల నివారణకు రూ. 3.3 కోట్లతో థర్మో ఫ్లూయిడ్స్ స్టవ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జూ పార్కు వద్ద రూ.14 కోట్లతో ప్రతిభావంతులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని.. రూ.16 కోట్లుతో అలిపిరి-చెర్లోపల్లి రోడ్డు విస్తరణ చేయాలని నిర్ణయించారు. రూ.8.5 కోట్లను బర్డ్ ఆస్పత్రి అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఉద్యోగాల నియామకానికి అనుమతులు జారీ చేశారు. రూ. 34 కోట్లతో ఎస్వీ బదిర పాఠశాల నిర్మాణానికి ఓకే చెప్పారు. టీటీడీ విజిలెన్స్ విభాగంలో సెక్యూరిటి గార్డుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. టీటీడీ పరిధిలోని ఆలయాలలో 1300 సీసీ కెమెరాలు ఏర్పాటు.. రూ.3.92 కోట్లతో చెన్నైలో అమ్మవారి ఆలయం నిర్మాణం చేయాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి నిధుల కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆలయంలో అభివృద్ధికి నిధులు.. ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ చేయాలని నిర్ణయించారు. మరోవైపు తిరుపతి వారధి పిల్లర్లపై శ్రీవారి నామాల ముద్రణ నిలిపివేశామని.. శ్రీవారి నామాలపై నుంచి వాహనాలు వెళ్లడం మంచిది కాదని భక్తులు కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని టీటీడీ ఛైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. ఇక సోషల్ మీడియాలో టీటీడీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకునేందుకు ఇన్ఫోసిస్ సహకారంతో సైబర్ క్రైమ్ విభాగం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

## సీఎం జగన్‌తో ముకేష్ అంబానీ భేటీ

### చర్చకొచ్చిన అంశాలివీ...



దాదాపు 2 గంటలకుపైగా జగన్‌తో అంబానీ చర్చలు జరిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి, పెట్టుబడులు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల విద్యా, వైద్య రంగాల అభివృద్ధికోసం నాడునేడు కింద చేపట్టిన కార్యక్రమాలు, ఇతర చర్యలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో రిలయన్స్ భాగస్వామ్యంపైనా చర్చించారు. ఈ సమావేశంలో అంబానీతో పాటు ఆయన కుమారుడు అనంత్ అంబానీ, రాజ్యసభ ఎంపీ పరిమళ్‌నత్వానీ పాల్గొన్నారు.

## జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల పునశ్చరణ తరగతులు

విశాఖపట్నం: ముగింపు సందర్భంగా కైలాసగిరి పోలీస్ మైదానం అదనపు ఎస్.పి (పరిపాలన) అజితా వేజెండ్లకు జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు గౌరవ వందనం చేశారు.

ప్రతి సంవత్సరం రిజర్వు సిబ్బందికి 15 రోజుల పాటు ఈ మొబిలైజేషన్ సందర్భంగా ఈ క్రింద శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ శిక్షణలో డ్రిల్, ఫైరింగ్ ప్రాక్టీసు, గార్డ్, సెంట్రీ డ్యూటీ, సెక్యూరిటీ, వివిధ రకాల ఎస్కార్ట్ డ్యూటీల తరగతులు ఉంటాయి మరియు చట్టాలు పై అవగాహన కల్పిస్తారు.

ఈ సందర్భంగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి.నరసింహం (బ్యాండ్ మాస్టర్) పదవి విరమణ సందర్భంగా అధికారులు సిబ్బంది దుస్సలువ తో దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి. అచ్యుతరావు అదనపు ఎస్పీ (క్రైమ్స్), ఆర్.పి.ఎల్. శాంతి కుమార్ డీఎస్పీ ఏ.అర్., ఇన్స్పెక్టర్‌లు పీ. నాగేశ్వర రావు, జీ.వి. రమణ, ఏ. వెంకట రావు, రామారావు, ప్రదీప్, మురళీ తదితరులు పాల్గొన్నారు.



పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును విశాఖ క్యాంప్ కార్యలయంలో మార్యదపూర్వకంగా కలిసిన ఏపీటీడీసీ యండీ, ఏపీటీఏ సీఈఓ ప్రవీణ్ కుమార్.

### వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## నగరంలో పలు చోట్ల సైన్స్ దినోత్సవం



విశాఖపట్నంః వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (వి.సి.సి) ఆధ్వర్యంలో నగరంలో పలు చోట్ల సైన్స్ దినోత్సవం నిర్వహించారు. బాలల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచే ఉద్దేశంతో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పనిచేస్తున్నది. క్లబ్ పరిధిలో ఉన్న ఆర్గనైజర్స్ మరియు వాలంటీర్స్ పిల్లలతో వివిధ రకాల ప్రాజెక్టులను చేయించారు. అనేకమంది చాలా ఆసక్తికరమైన అంశాలతో ప్రాజెక్టులు తయారు చేయటం గమనించవచ్చు. వ్యర్థ పదార్థాలను ఏ విధంగా ఎరువుగా మార్చుకోవచ్చు, సౌర వ్యవస్థ, భూమి పరిభ్రమణం, ఇంటి వద్ద వనరులను ఎలా తయారు చేసుకోవచ్చు. పర్యావరణం, భూ సంరక్షణ మరియు ఇంటికి అవసరమైన విద్యుత్ గాలి మిల్లు ద్వారా తయారీ, వ్యవసాయంకి సౌరవిద్యుత్, గ్రామ అభివ ృద్ధికి వ్యవసాయం, అపార్ట్మెంట్లలో సౌర విద్యుత్ తో పాటు, వేస్ట్ బాటిల్స్ తో ఫ్లవర్వాజులు తయారు చేయటం, సైంటిస్ట్ ల గురించి విద్యార్థులు ఒకరికి ఒకర వివరించడం జరిగింది. అనేక రకాల సైన్స్ అంశాలను వాటిలో ఉన్న సూత్రాలను వివరించడం జరిగింది. పిల్లలు చేసిన ప్రయోగాలను పెద్దలు కూడా ఎంతో ఆసక్తిగా తిలకించారు. అదే ఈ సైన్స్ యొక్క దినోత్సవం యొక్క ప్రత్యేకత. ఈ కార్యక్రమం పరదేశిపాలెం, ఎండాడ, ముస్తఫా కాలనీ, రాజేంద్ర నగర్, సున్నపువీది, నరెంద్రనగర్, గుడివాడ అప్పన్న కాలనీ, త్రినాధపురం, పైడిమాంబ కాలనీ, హెచ్.బి. కాలనీ, రామచంద్రానగర్, గంగవరం, అప్పికొండలలో జరిగింది.

దీనిలో విసిసి వాలంటీర్లు జగదీష్, దుర్గ, సన, రాజేశ్వరి, షాహినా, సుధా, మనీషా, దేవిక, నిహారిక, కృష్ణవేణి, ప్రవీణ, భాగ్యలక్ష్మి, గోవిందమ్మ, వెంకటలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి మారువారం పండగ



పూర్ణామార్కెట్ః స్థానిక శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతరోత్సవాల్లో భాగంగా శనివారం మారువారం పండగను వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి 156 రకాల వంటకాలతో నివేదించారు.ముందుగా అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో వంటకాలతో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ మహానివేదన కార్యక్రమం అత్యంత వేడుకగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష పర్యవేక్షణలో మారువారం పండగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది అమ్మవారి వార్షికోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉత్సాహ పూరిత వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆలయ ఆవరణలో శనివారం 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భాస్కర్ ప్లాస్టిక్స్ అధినేత రంగనాథం సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ కె.శిరీష, బుచ్చా రామిరెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపారు.

## సీఎం హాయనిధి నుండి ఎల్ఓసీలు అందజేసిన కె.కె.రాజు



సీతమ్మధారః విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న జి.దేవికి రూ. 3,00,000/-లు, జి.అనసూయకు రూ. 80,000/-లు, అందాల నరేష్‌కు రూ. 75,000/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్.ఓ.సి.లు అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు. ఈ కార్యక్రమంలో కిరణ్ రాజు, కటుమూరి సతీష్, నీలి రవి ,శైలేష్, నవీన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా విరాట్ 2020



మధురవాడ : మహా విశాఖ ఐదవ వార్డు పరిధి లో గల ఆళ్వార్ దాస్ విద్యాసంస్థలు ఎన్విపి న్యాయ కళాశాల , సిమ్స్ మరియు సిఎంటి కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఆనందోత్సవాల మధ్య విరాట్ 2020 నిర్వహించారు. రాంకీ ఫార్మాసిటీ ఎండీ, సీఈవో పి పి లాల్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్మెంట్ మరియు మేనేజ్మెంట్ సర్వీసులు చదువుతున్న విద్యార్థుల కు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఏ కంపెనీ ఉత్పత్తులు నైనా ప్రజల వద్దకు చేర్చగలిగే మేధావులని అభిప్రాయపడ్డారు. వినూత్నంగా ఆలోచించే వారు ఈ రంగంలో మంచి స్థానాలను అధిరోహించే గలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ రిటైర్డ్ చీఫ్ రీజినల్ మేనేజర్ రవిశంకర్ పమ్మి, చైర్మన్ ఎస్ పి రవీంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం సూర్య తేజ, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ, సిమ్స్, సీఎంటి ప్రిన్సిపాల్ డాక్టర్ హనీఫ్ ఉద్దీన్, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## దేశ ఆర్థిక పురోభివృద్ధికి మహిళలు దోహదం

### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః దేశ ఆర్థిక పురోభివృద్ధికి మహిళలు దోహదకారిగా నిలుస్తున్నారని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న వుమెన్ స్టడీస్ స్వల్పకాలిక శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు పారిశ్రామిక వేత్తలుగా మహిళలు రాణించడం జరుగుతోందన్నారు. భారత దేశంలో మహిళలు పూర్తి స్వేచ్ఛను పొందుతున్నారన్నారు. ప్రతీ పురుషుడి విజయం వెనుక మహిళ సహకారం, తోడ్పాటు ఉంటాయన్నారు.

హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాధం మాట్లాడుతూ అవకాశాలను అందిపుచ్చుకుంటూ, పూర్తిస్థాయిలో తమ ప్రతిభతో మహిళలు రాణిస్తున్నారన్నారు. మహిళలకు ఉపయుక్తంగా ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో కేంద్ర సహాయ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దేశభక్తి ఎంతో అవసరం



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః విద్యార్థులకు దేశభక్తి ఎంతో అవసరం అని ఆంధ్రాయూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఎయులోని అప్లైయిడ్ మ్యాథ్స్ విభాగంలో అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీదుగా పిఎంఎల్.నరసింహం (మూర్తి ) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక వికాసంలో పాలుపంచుకోవాలన్నారు. సామాజిక సేవ చేసే బృహత్తర కార్యక్రమాన్ని భుజాన వేసుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది మహానీయుల త్యాగ ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. వారి ఆశయసాధనకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. అనకాపల్లికి చెందిన దాత పిఎంఎల్.నరసింహం మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, జాతీయ నాయకులు, దేశాన్ని తప్పక ప్రేమించాలన్నారు. దేశ ప్రగతిలో విద్యార్థులు తమవంతుగా భాగస్వాములు అయిననాడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు అంటే తనకు ఎనలేని భక్తిభావం అని పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు పేరుమీద అనకాపల్లిలో కళ్యాణమండపం నిర్మించి ఉచిత సేవ చేస్తున్నట్టు చెప్పారు. ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకుని దైనందిన కార్యక్రమాలు ప్రారంభిస్తానని తెలిపారు. విద్యార్థులకు ఆయన జీవిత చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశంతోనే దాతలు ఇచ్చిన విరాళాలతో నోట్‌పుస్తకాలమీద పొట్టిశ్రీరాముల జీవిత చరిత్రను అచ్చువేయించి పంపిణీచేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అప్లైడ్ మ్యాథ్స్ విభాగాధిపతి ఆచార్య విజయశాంతి, ప్రొఫెసర్ విజయలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతంలో వెల్లివిరిసిన "యువ సాంకేతిక ప్రతిభ"



సాగర్‌నగర్ః ఆటోమొబైల్ కంపెనీలకు ఏమాత్రం తీసిపోని విధంగా భారీ వాహనాలు, డ్రోన్‌లను సురక్షితంగా ఎగురవేసేందుకు నూతన డిజైనింగ్‌లు, పర్యావరణ కాలుష్యం కలిగించని విధంగా విద్యుత్‌తో నడిచే బైక్‌లు, గృహలలో చిన్న పనులను సహితం చక్కబెట్టుకుని వచ్చే బుల్లి రోబోట్‌లు ఇలా ఒకటేమిటి 50కి పైగా నూతన సాంకేతిక ఆవిష్కరణల ప్రదర్శనతో గీతం డీమ్డ్ విశ్వవిదాలయంలోని యువజనోత్సవం శనివారం విశేషంగా ఆకట్టుకుంది. సంఘర్ష్ పేరిట మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, ఐ స్క్వేర్ ఆర్ పేరుతో ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు పోటా పోటీగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. జిందాల్ స్టీల్ కండీషన్ మానిటరింగ్ సెల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శివంత్ రామ్, విశాఖ పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ వి.శ్రీధర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ హాజరై విద్యార్థులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన టెక్ ఎక్స్‌పోలో ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక నమూనాల ప్రదర్శన సృజనాత్మకతకు అద్దం పట్టింది. గీతం ఎయిరో





మోడలింగ్ క్లబ్ సభ్యులు సరికొత్త డ్రోన్‌లను రూపొందించి ప్రదర్శించగా, గీతం ఆటోమోటివ్ క్లబ్ సభ్యులు స్వయంగా తయారు చేసిన కార్లను, ఎలాంటి రహదారుల మీద అయినా ప్రయాణించే వాహనాలను తయారు చేసి ఆకట్టుకున్నారు. వీటితో పాటు సరికొత్త 3డి ప్రింటింగ్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వర్చ్యువల్ రియాలిటి ప్రదర్శనలతో నగరంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థుల ప్రశంసలు అందుకున్నారు.

## ఉద్యోగార్థులకు ఆంగ్లభాష అవసరం

### : భాషా నిపుణురాలు సత్యవాణి



విశాఖపట్నం : గడుస్తున్న కాలంలో భావ వ్యక్తీకరణకు భాషయొక్క ప్రాధాన్యత ఎంతో వుందని 'ది ఇంగ్లీష్ వరల్డ్ సంస్థ వ్యవస్థాపకురాలు సత్యవాణి అన్నారు. ఆరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం వారిచే నడపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన ఆంగ్ల భాషపై శనివారం నాడు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువత సాంకేతికంగా అపార జ్ఞాన సముపార్జన చేస్తున్నా, వ్యక్తిత్వ వికాసంలో వెనుకబడి పోతున్నారని, తమకు తెలిసిన అరకొర పరిజ్ఞానాన్నే అంతులేనిదిగా మితిమీరి ఊహించుకుని ఉద్యోగ సముపార్జనలో మాత్రం విఫలమవుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు సుదూరంగా ఎక్కడెక్కడో దొరుకుతున్న తరుణంలో మాతృ భాషతో పాటు, సంధాన భాషగా ఆంగ్లాన్ని నేర్చుకుని, భావ వ్యక్తీకరణ చేసేంత నేర్పు సంపాదించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ పరంగా స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ డిజీఎం డాక్టర్ నరసింహ దాసు, 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగనన్న చేయూత

### దరఖాస్తులు రీ వెరిఫికేషన్

గొలుగొండ : జగనన్న చేయూత పథకానికి దరఖాస్తులు చేసిన వారికి గ్రామాల్లో చురుగ్గా రీవెరిఫికేషన్ జరుగుతుంది. నర్సింగబిల్లి, జానకిరాంపురం, పప్పుశెట్టిపాలెం, చీడిగుమ్మల, జోగుంపేట, గొలుగొండ, సాలికమల్లవరం గ్రామాల్లో టైలరింగ్, బార్బర్ షాపులు నిర్వహిస్తున్న వారి వివరాలను గ్రామ వాలంటీర్లు సేకరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలున్న వారి పేర్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు.


PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF

**VIJAYABHANU**

FORM IV

(See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publicaiton | : | VISAKHAPATNAM |
| 2. Periodicity of Publication | : | Daily |
| 3. Printer's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 4. Publisher's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 5. Editor's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 6. Name and Address of Individual who own the Newspaper and Partners or shareholders holding more than one per cent of the total Capital. | : | M/s.Vijayabhanu Publications # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003. AP. 1. Bete Chandra Sekhar 9-2-18/1, Pithapuram Colony, Visakhapatnam - 530 003 AP. |

I Bete Chandra Sekhar, hereby declare that the particulars given above are true to the best of my Knowledge and belief

Visakhapatnam
**Dt. 01/03/2020**

Sd/-
**BETE CHANDRA SEKHAR**
Publisher


### నాడు - నేడు పథకంతో

## ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

కోటవురట్ల : నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ పట్టనుంది. ఇప్పటికే అన్ని పాఠశాలలో అభివృద్ధి పను లను జోరుగా సాగుతున్నాయి.

చౌడువాడ ఎంపియుపి స్కూల్‌లో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జీవన్ మాట్లాడుతూ నాడు నేడు పథకంతో....

ప్రభుత్వ పాఠశాలలు సమూలంగా మారనున్నాయన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధా న్యత ఇచ్చి పూర్తి స్థాయిలో సదుపాయాలను కల్పిస్తు న్నారన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### విజ్ఞతతో వైరస్ దూరం

పక్షులు, పందుల నుంచి వచ్చిన వైరస్ కొత్త రూపంతో మానవులకు సంక్రమించింది. ఈ విధంగా 2009లో మొదలైన స్వైన్ ఫ్లూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని బలిగొన్నది. భారీ ఫామ్‌లలో హృదయవిదారక పరిస్థితులలో జంతువులను, పక్షులను బంధించి వధిస్తున్న తీరు పట్ల తీవ్ర విమర్శలున్నాయి. ఆహారాన్ని నెలల కొద్దీ నిలువ చేస్తూ ఖండాంతరాలకు సరఫరాకు చేస్తున్న విధానాలు మంచివేనా అనేది సమీక్షించుకోవడం మంచిది. బిగ్ ఫామ్స్ మేక్ బిగ్ ఫ్లూ అనే వాదన కొట్టిపారేయదగినది కాదు. కరోనా వైరస్ భయపెడుతున్న ఈ తరుణంలోనైనా- మానవులు విజ్ఞతతో ఆలోచించాలి. చైనాలో స్థిరపడిన కరోనా వైరస్ దాదాపు యాభై ఇతర దేశాలకు కూడా వ్యాపించడంతో దీనిని ప్రపంచ మహమ్మారిగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రపంచ మహమ్మారిగా మారడానికి ఒక అడుగు దూరంలో ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించడాన్ని బట్టి పరిస్థితి ఎంత విషమించిందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఒక ప్రాంతంలోని అనేకమందిని బలిగొంటూ ఉంటే దానిని మహమ్మారి అంటారు. అది ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తమవుతున్నది. చైనాలో నే ఇప్పటివరకు దాదాపు 80 వేల మందికి కరోనా వైరస్ సోకిందనీ, 2,788 మంది మరణించారని తెలుస్తున్నది. చైనా పారదర్శక వ్యవస్థ కాదు కనుక వాస్తవ సంఖ్య ఎంతో చెప్పలేము. ఈ వైరస్ కారణంగా ఇతర దేశాలలో మరో 20 మంది మరణించారు. చైనా తరువాత అతి ఎక్కువగా ప్రభావితమైన దేశం దక్షిణకొరియా. ఇటలీలో కూడా 229 మందికి సోకింది. ఇరాన్‌లో 61 మంది ఈ వైరస్ బారినపడ్డారు. ఆఫ్రికా ఖండంలో అత్యధిక జనాభా గల నైజీరియాలోనూ వైరస్ అడుగుపెట్టింది. ఇరాక్, కువైట్, ఒమన్, బహ్రైన్ వంటి పశ్చిమాసియా దేశాలలో ఉనికిని చాటుకున్నది. చైనాలో పర్యటించినందుకు మంగోలియా అధ్యక్షుడికే ఏకాంతవాసం తప్పడం లేదు. వైరస్ వ్యాప్తిమూలంగా చైనా సమాజం ఎంత ఒత్తిడికి గురవుతున్నదో ఊహాతీతం. ప్రపంచవ్యాప్తంగా పర్యటనలు, కార్యక్రమాలు రద్దవుతున్నాయి. పలుదేశాల్లో షేర్ మార్కెట్లు పతనమవుతున్నాయి. ప్రపంచ ఆర్థికాభివృద్ధికి కరోనా వైరస్ వ్యాప్తి పెనుముప్పుగా పరిణమించింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇప్పటికే శుష్కించిన ఆర్థికవ్యవస్థలు మరింత ప్రమాదంలో పడవచ్చు. కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ లేదు. అందువల్ల ఈ వైరస్ విస్తరించకుండా ప్రపంచదేశాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. కరోనా వైరస్ ఉపశమించేలోగా ఎంతమందిని బలిగొంటుందో తెలువదు. కొంచెం ముందు వెనుకలుగా అంతర్జాతీయ సమాజం ఈ వైరస్ విస్తరణను అరికట్ట గలుగుతుందనడంలో సందేహం లేదు. కానీ ఇంతటితో ఇటువంటి వైరస్‌ల విస్తరణ ముగుస్తుందనే భరోసా మాత్రం లేదు. వైరస్‌లు ఎప్పటికప్పుడు మార్పుచెందుతూ వ్యాక్సిన్‌లకు లొం గకుండా సవాలు చేస్తున్నవి. మానవాళిని ఏదో ఒక వైరస్ తరచూ పీడిస్తూనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా రాకపోకలు పెరిగిన ఈ కాలంలో వైరస్‌లు తరచూ వ్యాపించడం వల్ల ఆర్థికాది రంగా లు ఇబ్బందుల్లో పడుతున్నాయి. 2003లో సార్స్ బెదరగొట్టింది. 2005లో బర్డ్ ఫ్లూ వచ్చిం ది. ఎబోలా, స్వైన్‌ఫ్లూ, నిపా వైరస్- ఈ విధంగా ఏదో రూపంలో దాడులు సాగుతూనే ఉన్నాయి. వ్యాధులకు వ్యాక్సిన్‌లు, మందులు వాడటానికి ఒక హద్దు ఉన్నది. యాంటీ బయాటిక్స్ అధికం గా వాడటం వల్ల చివరికి బ్యాక్టీరియా మందుల కు లొంగకుండా మొండిగా మారిపోయింది. ఇప్పుడు వైరస్ తనను తాను మార్చుకుంటూ కొత్త రూపాలలో వచ్చి దెబ్బకొడుతున్నది. మున్ముందు ఇదే కరోనా వైరస్ మార్పు చెంది మరింత ఉగ్రరూపంలో దాడిచేసినా ఆశ్చర్యం లేదు.ఈ మహమ్మారులను అరికట్టే విషయమై వైద్యరంగానికే పరిమితమై ఆలోచించకూడదు. వైద్య రంగానికి బయట తాత్విక దృష్టితో పరిష్కారాన్ని సాధించాలి. ఆహారతయారీ, రవాణా, నిలువ మొదలైన విధానాల్లో అనుసరిస్తున్న వికృత పోకడలే భిన్న వ్యాధులు ప్రబలడానికి కారణమనే అభిప్రాయం ఉన్నది. 1980 దశకంలో ఆవులకు శాకాహారం కాకుండా, ఎముకలు, మాంసాన్ని నుజ్జుచేసి ఆహారంగా అందించడం మాడ్ కౌ వ్యాధి జనించడానికి కారణమైంది. ఆవుల నాడీ వ్యవస్థ దెబ్బతిని చివరకు అది మానవులకూ శాపంగా పరిణమించింది. అమెరికా సరిహద్దులోని మెక్సికో ప్రాంతంలో ఒక ఆహార కంపెనీ భారీ కబేళాను ఏర్పాటుచేసింది. భారీ ఎత్తున పందులను వధించి, మాంసాన్ని ఎగుమతి చేస్తున్నది. ఆ పందుల అవశేషాలను గుట్టలుగుట్టలుగా పడివేయడంతో, ఆహారం కోసం పక్షులు వచ్చిచేరాయి. పక్షులు, పందుల నుంచి వచ్చిన వైరస్ కొత్త రూపంతో మానవులకు సంక్రమించింది. ఈ విధంగా 2009లో మొదలైన స్వైన్ ఫ్లూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని బలిగొన్నది.

# యుద్ధప్రాతిపదికన లే అవుట్లు పూర్తి చేయాలి

## ఇళ్ల స్థలాల ప్రత్యేక అధికారి కె.ధనంజయరెడ్డి



శ్రీకాకుళం : జిల్లాలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి సమయం తక్కువగా ఉన్నందున లే అవుట్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ప్రత్యేక అధికారి కె.ధనంజయరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇళ్ల స్థలాల పంపిణీపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు. ఉగాది పర్వదినం రోజున ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అవుతుందని, ఇందుకు గడువు తక్కువగా ఉన్నందున జిల్లాలో లే అవుట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన లే అవుట్ పనులు పూర్తి చేయాల్సి ఉన్నందున, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. పెద్ద లే అవుట్లలో భవిష్యత్తులో పాఠశాల, ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ వంటి సామాజిక అవసరాలకు లే అవుట్ల వద్ద స్థలం కేటాయించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లే అవుట్ల నిర్మాణాల్లో వరద, మురుగునీరు ముప్పు లేకుండా ప్రణాళికాబద్ధంగా కాలువలు లేదా గోడలు నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు అప్పగించే ఇళ్ల స్థలాల్లో సంతృప్తికరంగా ఉండాలని, అందుకు ముందుగా లబ్ధిదారులకు స్థలాలు చూపించిన తరువాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల స్థలాలకు తప్పనిసరిగా జియో టాగింగ్ చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ నాయకత్వంలో జిల్లాలో మంచి పనులు జరుగుతున్నాయని కలెక్టర్ ను ప్రశంసించారు. ఇళ్ల స్థలాల సేకరణలో బలవంతంగా ఎవరివద్ద నుండి భూములు తీసుకోవద్దని, పేదలకు ఇబ్బంది కలిగించే ఏ ప్రయత్నం చేయరాదని సూచించారు. అదేవిధంగా భూస్వాములు ఆక్రమణలు చేస్తే , అలాంటి వారిని ఉపేక్షించరాదని హెచ్చరించారు. భూ సేకరణలో ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ పరిష్కరిస్తారని ఆయన అన్నారు. జిల్లాలో అర్హులైన వారు ఏ ఒక్కరూ జాబితాలో తప్పిపోరాదని, అదేవిధంగా అనర్హులకు జాబితాలో ఎట్టిపరిస్థితుల్లోనూ స్థానం ఉండరాదని ఆయన అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో గృహ పట్టాల పంపిణీకి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. లే అవుట్లలో మౌళిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అన్ని సిద్ధం చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక అధికారికి హామీ ఇచ్చారు. సామాజిక అవసరాలకు అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించడం జరిగిందని, జిల్లాలో 53,660 మందికి ఇళ్ల స్థలాలు కావాలని గుర్తించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో 39,099 పట్టణ ప్రాంతాల్లో 14,561 మంది గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇందుకు గాను మొత్తం 1366.46 ఎకరాల స్థలం అవసరమని గుర్తించామని, ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 1075.23 ఎకరాలు, పట్టణ ప్రాంతాల్లో 291.23 ఎకరాలు అవసరమైందని చెప్పారు. ఇంకా 307.51 ఎకరాల భూ సేకరణ అవసరం ఉందని, భూ సేకరణకు రూ.13.81 కోట్లు అవసరమని అంచనా వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములలో 1,063 లే అవుట్లు వేస్తుండగా అందులో 471 జిల్లా నీటి యాజమాన్య సంస్థ, 450 గృహ నిర్మాణ సంస్థ అభివృద్ధి చేస్తుందన్నారు. ఇందులో 426 లే అవుట్లు పూర్తిఅయ్యాయని చెప్పారు. ప్రైవేటు భూములలో 83 లే అవుట్లు వేస్తుండగా అందులో 62 జిల్లా నీటి యాజమాన్య సంస్థ, 21 గృహ నిర్మాణ సంస్థ అభివృద్ధి చేస్తుంది. ఇందులో 17 పూర్తయినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఇళ్ల స్థలాల పట్టాల కొరకు గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, గ్రామ సభలకు ప్రజా ప్రతినిధులు కూడా హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. స్థలాల కేటాయింపుకు లాటరీ ప్రక్రియ ప్రారంభమైందని, లబ్ధిదారుల అంగీకారంతోనే జిల్లాలో భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. కె శ్రీనివాసులు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి సి.ఎం.సాయికాంత్ వర్మ, సహాయ కలెక్టర్ భార్గవ తేజ, జాయింట్ కలెక్టర్-2 ఆర్.గున్నయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, శ్రీకాకుళం, పాలకొండ, టెక్కలి రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎం.వి.రమణ, టివిఎస్జి కుమార్, ఐ కిషోర్, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు టి.వేణుగోపాల్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, తహశీల్దార్ , గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు, జలవనరుల ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శూన్య వివక్ష దినం (మార్చి 1)




ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు గాను యుని ఎయిడ్స్ ఐక్య రాజ్య సమితి లోని 11 ఇతర అంగాలను కలిపి పనిచేస్తుంది. వివిధ వర్గాల ప్రజల పట్ల మనం చూపుతున్న వివక్ష వారిని ఎచ్.ఐ.వి/ ఎయిడ్స్ కు సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రానీయకుండా చేస్తుంది. తద్వారా వారు ఆ వ్యాధిని ఇతరులకు వ్యాపింప చేయడమో, వైద్యం లేక మరణించడమో జరుగుతోంది. ఇంకనుండి కొత్తగా ఎవరికీ ఎచ్.ఐ.వి సోకకుండా చూడాలని, కొత్తగా ఎయిడ్స్ సంబంధిత మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యూని ఎయిడ్స్ కంకణం కట్టుకుంది. అందుకే శూన్య వివక్ష దినం పాటించడం మొదలైంది. శూన్య వివక్ష ప్రచారాన్ని 2013 ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1 వ తేదీన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత డా. అంగసాన్ సుకీ ప్రారంభించారు. శూన్య వివక్ష దినం ప్రప్రథమంగా ప్రపంచమంతటా 2014 మార్చి 1 న ఆచరించారు. వ్యక్తులు ఎలా కనిపిస్తున్న,ఎక్కడ నుండి వచ్చిన వారైనా, వారు ఎవరిని ఇష్టపడుచున్నా వారికి గౌరవప్రదంగా సంపూర్ణంగా జీవించే హక్కు ఉన్నదనే విషయాన్ని శూన్య వివక్ష దినం ప్రచారం చేస్తుంది. రూపాంతరానికి చిహ్నమైన సీతాకోక చిలుక ను శూన్య వివక్షతకు గుర్తుగా స్వీకరించారు. ఆరోగ్య హక్కు,గౌరవంగా జీవించే హక్కు అందరివి. తెగ, మతం, జాతీయత, వైకల్యం, వయస్సు, లింగం, సెక్స్ అలవాట్లను బట్టి వివక్ష చూపడం వారి మానవహక్కులు కాలరాయడమే! ఈ వివక్ష పనిచేసే చోట, స్కూల్లో, ఇంట్లో, సమాజంలో ప్రతి చోట కనిపిస్తోంది. అలాంటి వివక్ష కనిపించినప్పుడు దానిని ఖండిస్తూ, వివక్ష కు గురైన వారిని మనం ఆదరించాలి. ఈ వివక్ష పోతే వారు ఆరోగ్యంతో జీవిస్తారు. సమాజం ఆరోగ్యంతో వర్ధిల్లుతుంది నీ తెలుసుకుందాం . వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం!

## వైజ్ఞానిక ప్రదర్శనలతో
# విద్యార్థులలో పెరగనున్న మేధాశక్తి

- ఘనంగా సైన్స్ ఎక్స్‌పో నిర్వహణ
- ఏసిబి డీఎస్పీ రంగరాజు చేతుల మీదుగా ప్రారంభం



విశాఖపట్నం: విద్య. వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా ఉన్నత స్థాయిలో విద్యార్థుల మేధాశక్తి పెరుగుతుందని,, అవినీతి నిరోధక శాఖ విభాగం డి.ఎస్.పి రంగరాజు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ద్వారకా నగర్ భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోను రంగరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి తరం పిల్లలు చిన్న వయసు నుంచే అత్యంత ప్రతిభావంతులుగా ముందుకు సాగుతున్నారన్నారు. ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా పిల్లలలో మరింత సృజనాత్మక వెల్లివిరుస్తుందన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సుమారు 35 స్టాల్స్ ఏర్పాటు చేసి అందులో నిరంతరం ప్రజలు ఉపయోగించే వస్తువులను ప్రదర్శనకు ఉంచడం విద్యార్థులు మేధాశక్తి వెల్లి విరుస్తుంది అని కొనియాడారు.

గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలు క్రమం తప్పకుండా విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ పిల్లలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దతున్నారని అభినందనలు తెలిపారు. అతిథులు చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల సీఈవో ఎం సత్యం, ప్రిన్సిపాల్ కె కిరణ్మయి, ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్ ఎస్ వి రాధికాంబ, వైస్ ప్రిన్సిపాల్ జి.సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : షష్ఠి ఉ.7.12; కృత్తిక తె.4.50; ప.వ.4.00ల 5.42.

ఆదివారం 01-02-2020

**మేషం** : ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించ వలసి వస్తుంది. ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపి స్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి.

**వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది.

**మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభి స్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి.

**కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం.

**సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

**కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి.

**తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు.

**వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొం దిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయ కులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి.

**మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది.

**కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది.

## రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకుని

# పంట సాగుచేస్తే దిగుబడి పెరిగి మంచి లాభాలు వస్తాయి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్**




పెద్దాపురం : రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకొని పంట సాగుచేస్తే దిగుబడి పెరిగి మంచి లాభాలు వస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. శనివారంనాడు పెద్దాపురం వ్యవసాయ పరిశోధనా కేంద్రం వారు ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ భారతదేశంలో 67 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రాధాన్యత వున్న వ్యవసాయ రంగం లో లాభాలు రావాలంటే శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలన్నారు. ప్రక్క రైతుల సాగుచేసే వ్యవసాయ విధానాల పైన ఆధారపడకుండా మన పూర్వీకులు చేపట్టిన సాగు విధానాలు కాకుండా ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలతో పాటు నూతన పరికరాలు, పనిముట్లు వినియోగించుకొని అభివ ృద్ధి చెందాలన్నారు. ఏ ప్రభుత్వమైనా రైతులకు వెన్నుదన్నుగా వుంటేనే ఆ ప్రభుత్వం నిలబడుతుందని, ఇ తోధికమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం రైతులకు చేయాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా 13500 రూపాయలు ఆర్థిక సహాయం, వడ్డీ లేని రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల్లో సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. నేషనల్ రిమోట్ సెంటర్ ద్వారా ధరల స్థిరీకరణ నాట్లు వేసిన మొదటి రోజునే ప్రకటించాలన్నారు. ధరల స్థిరీకరణ మన రాష్ట్రంలో ఈ సంవత్సరం ఏర్పాటుకు చర్యలు చేపట్టి రైతులకు గిట్టుబాటు ధరలు అందించుటకు చర్యలు చేపడతామని మంత్రి తెలియచేశారు. డైరీకి పాలు సరఫరా చేసేవారికి లీటరుకు 4 రూపాయలు బోనస్ ఇవ్వడానికి చర్యలు చేపడతామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారని రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 45.50 లక్షల కుటుంబాలకు రైతు భరోసాలో 13500 రూపాయలు అందజేస్తున్నారన్నారు. ఉచిత పంటల భీమా, వడ్డీ లేని రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 11,158 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేయడంతో పాటు క్వాలిటీ ఇన్ పుట్, అవుట్ పుట్ ద్వారారైతులకు ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నష్టాలొచ్చి సాగు చేయలేక నిరాశతో చనిపోయిన రైతులు 1600 కేసులు వుంటే విచారణ జరిపి 417 మందికి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున పరి హారం ఫిబ్రవరి 29వ తేదీన కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు, సంబంధిత అధి కారులు అందజేయడం జరిగిందన్నారు. ఉ వ్యవసాయ కేంద్రం వారు ముద్రించిన పోస్టర్‌ను మంత్రులు విడుదల చేశారు. గృహ నిర్మాణ శాఖామాత్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వరి పండించి ప్రపంచానికే అన్నం పెడుతున్నాయన్నారు. వరితోపాటు చెరకు, కర పెండలం, మొక్కజొన్న, చిరుధాన్యాలు పండించాలన్నారు. వాతావరణ కాలుష్యం వలన మన జిల్లాలో ఉద్యానవన పంటలకు తెల్లదోమ ముప్పు వుందని వీటిపై రైతులు, శాస్త్రవేత్తలు సామూహికంగా ద ృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ పరిశ్రమలు నడవాలంటే వ్యవసాయ పంటలు ముఖ్యమన్నారు. రైతాంగానికి ఆర్థిక చేయూతనిచ్చి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి చేయడానికి పరిశోధన శాఖ శాస్త్రవేత్తలు సహకరించాలని ఆమె తెలిపారు. వ్యవసాయం ఆరుబయట వాతావరణం పై ఆధారపడి రైతులు పంటలు పండిస్తున్నారని రైతును అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షత వహించి మాట్లాడుతూ రైతులకు పంట ఉత్పత్తులు పెరిగేలా, వ్యాధుల నిరోధం గురించి శాస్త్ర విజ్ఞానం వినియోగించుకొని వ్యవసాయం చేసేలా పరిశోధనా కేంద్రాలు ఉపయోగపడాలన్నారు. వరి, చిరుధాన్యాలు పండించడానికి మట్టి సారం, బయో ఫెర్టిలేజర్స్, మొక్కజొన్న, దుంపలు, కర పెండలం పండించడానికి శాస్త్రవేత్తల తమ ప్రయోగాల ద్వారా రైతులకు సహకారం అందిస్తున్నామన్నారు. శాస్త్రవేత్తలు పంట సాగులో మెలకువలు వివరించారు. అనంతరం వ్యవసాయ కేంద్రం ఏర్పాటు ప్రదర్శన స్టాల్స్ ను ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు. తదుపరి స్టాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా కేంద్రం డైరెక్టరు ఎ.ఎస్.రావు, రీసెర్చ్ సెంటరు అసోసియేట్ డైరెక్టరు పి.వి.సత్యనారాయణరావు, ఆచార్య ఎన్‌ఏ రంగా పాలక మండలి సభ్యులు నేతాజీ, సైంటిస్ట్ ఐ.సుధీర్ కుమార్, వ్యవసాయ శాఖ జేడి కె.ఎస్.వి. ప్రసాద్, దవులూరి దొరబాబు పాల్గొన్నారు.



సింగంపల్లి శ్రీనివాస్‌కు సిఎమ్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.80000/- ఆర్థిక సహాయం చెక్కు అందజేస్తున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, చిత్రంలో ప్రజాగాయకుడు దేవిశ్రీ



అనంతగిరి ఘాట్ రోడ్డులో ఐదో నెంబర్ కార్నర్లో కొండ మీద నుంచి జారిపడిన ఎదురు బొంగులు

# ఈనెల 16న సీపీఐ జిల్లా సర్వసభ్య సమావేశం

- సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు

విశాఖపట్నం : మార్చి 16న సీపీఐ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం క్రాంతిభవన్‌లో జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశామని తెలిపారు. ప్రజా సమస్యలపై నిత్యం పో రాటాలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రభుత్వం తొలగించిన రేషన్‌కార్డులు, పెన్షన్‌లను వెంటనే పునరుద్ధరించాలని, ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్, సీఏఏ, ప్రజా సమస్యలపై మార్చి 23 వరకు ప్రచారం నిర్వహించాలని, మార్చి 2న కలెక్టరేట్‌ల వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాకు సీపీఐ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే గ్రామాలల్లో తిరిగి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, మార్చి 15 ఇచ్ఛాపురం, నియోజకవర్గ సర్వసభ్యసమావేశం నిర్వహించాలని తీర్మానాలు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఈనెల 17న రవాణా శాఖలో వాహనాల వేలం

విశాఖపట్నం : వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాహనాలన్ని ఈనెల 17వతేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు వేలం వేసేందుకు నిర్ణయించామని జిల్లా రవాణా శాఖ ఉప రవాణ కమీషనర్ శ్రీ వి. సుందర్ పత్రిక ముఖంగా తెలిపారు. గడువు పూర్తయినా నిబంధనల మేరకు అపరాధ రుసుము మరియు పన్నులు చెల్లించకుండా వాహనాలను వదిలివేసిన వారి నుంచి స్పందన లేక పోవడంతో బహిరంగ వేలానికి నిర్ణయించామని తెలియజేశారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం వేయబడును. వేలం రోజునకు ముందు సదరు యజమానులు/ ఫైనాన్సియర్స్ కట్టవలసిన పన్నులు మరియు అపరాధ రుసుము చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్ళవచున్నని చెప్పారు. లేనిచో తదుపరి ఎటువంటి తాఖీదు లేకుండా వాహనములను వేలం వేయబడును. ఇతర అంశాలన్ని నోటిసు బోర్డులో పరిశీలించుకోవాలన్నారు. సీజు చేసిన వాహనములను శ్రీకాకులం, పాలకొండ, పలాస, టెక్కలి ఆర్టీసీ డిపోలలో ఉంచామన్నారు. వేలములో పాల్గునదలాచిన వారు తమ యొక్క ఫర్మ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు జిఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో ఒకరోజు ముందుగా అనగా తేదీ 16-03-2020 న 2-00 గంటలులోగా ఈ కార్యాలయంలో తమ యొక్క వివరములను నమోదుచేసుకొని ధరావతు నిమితము రూ. 10,000/ చెలించి మరుసటి రోజు వేలములో పాల్గొని, వేలముపిడప పాట మొత్తము సొమ్ము చెల్లించి వాహనములను ఆ దినములలో తెసుకొని వేల నిచో పాటదారుని సొమ్ము ప్రభుత్వం నకు జమచేయబాడును తిరిగి ఇవ్వబడదు అని తెలియజేయదమైనది. మరిన్నివివరాలకు రవాణా శాఖ కార్యాలయం, శ్రీకాకుళం నందు పని వేళలో సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చునన్నారు.

# జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం

భీమునిపట్నం : భీమిలి తగరపువలస జోనల్ ఏరియాలో 2020-21 ఆర్థిక సంవత్సరం అనగా 1-04-2020 నుంచి 31-03-2021 వరకు భీమిలి జోన్ ఆదీనంలో నున్న తగరపువలస మరియు భీమిలి ఏరియాలలో గల రోడ్ మార్జిన్‌లలో రోజు వారి ఆసీలు వసూలు చేసుకొనుటకు మరియు చిట్టివలస హరిజన సంతపేట ఏరియాలోగల మల్టీపర్సన్ కమ్యూనిటీ హాలు గ్రౌండ్ ఫ్లోర్ లో నున్న ఐదు షాప్ రూమ్ లు మూడు సంవత్సరాలకు అద్దె ప్రాతి పదికిన లీజు కు ఇచ్చుటకు గాను ఈనెల మూడున ఉదయం పదకుండు గంటలకు భీమిలి జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ అద్వర్యం లో బహిరంగ వేలం జరుగునని కమిషనర్ సి హెచ్ గోవింద రావు తెలియజేసారు. ఈ వేలం లో పాల్గొనదలిచిన వారు ముందస్తు గా నిర్ణిత ధరావత్తు భీమిలి జోనల్ కార్యాలయం లో చెల్లించి వేలం పాల్గొనాలని ఇతర వివరాలకోసం జోనల్ కార్యాలయం పనిదినములలో సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## పాఠశాల వ్యర్థాలను గెడ్డలో కలపడంతో దిగువ గ్రామాల్లో ఆందోళన

అనంతగిరి : బాలికల పాఠశాల లో వ్యర్థాలను గెడ్డ లో కలపటం వలన దిగువన ఉన్న గ్రామాలు గిరిజనులు ఆందోళన వ్యర్థాలను గడ్డలో కలపటం వలన చర్మ వ్యాధులకు గురవుతున్నామని గ్రామస్తులు అనంతగిరి పెద్దూరు మొండి జాన్ కూడా గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

# ఆదిత్య కళాశాలలో ఫేర్‌వెల్‌డే వేడుకలు




మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ ఎల్.హరిప్రసాద్

నర్సీపట్నం : నర్సీపట్నం ఆదిత్య కళాశాలలో శనివారం ఫేర్‌వెల్‌డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నర్సీపట్నం టౌన్ ఎస్సై శకుంతుల మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని కోరారు. సమయం సమీపిస్తున్న నేపధ్యంలో ప్రతీ నిమిషం విలువైందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి ఉత్తీర్ణతలో ప్రతిభ కనబరచాలని కోరారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ నారాయణరావు మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివితే విజయం తథ్యమన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎల్.హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రతిభావంతులై కళాశాలకు మంచి గుర్తింపు తీసుకొని వచ్చి, ప్రతీ విద్యార్థి ముందు ఉన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఎస్.రామజోగారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్య సామాజిక చైతన్యం తీసుకురావడానికి క్రమశిక్షణ కొలమానంగా విద్యార్థులలో కళానైపుణ్యం వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరికిరణ్, కళాశాల డైరెక్టర్సు కె.రమణ, వెంకట్, సీనియర్, జూనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌ల పరిశీలించిన అనకాపల్లి మైన్స్ అధికారులు



నాతవరం : నాతవరం మండలం గుమ్మిడుగొండ బురదపల్లి రెవెన్యూలోని ఇసుక రీచ్‌లను శనివారం అనకాపల్లి మైన్స్ డిపార్టుమెంట్ వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మైన్స్ టెక్నికల్ అసిస్టెంట్ సృజనా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక రీచ ్లను పరిశీలిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో 28వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ గ్రౌండ్ లెవెల్ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఇరిగేషన్ ఏఇ సూర్యనారాయణ, వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, శెట్టి నూకరాజు, పైల సునీల్, ఆర్ఐ చిన్నబ్బాయి, వీఆర్వో అప్పారావు, పంచాయతీ సెక్రటరీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని వ్రతము ఆచరించిన చైర్మెన్ రోహిత్ దంపతులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం వంశపారంపర్య దర్మకర్త ఐ.వి.రోహిత్ వివాహం డా.నిఖిత తో 26వ తేదీన కరీంనగర్ వి.కన్వెన్షన్ హాలు నందు అంగరంగ వైభవంగా జరిగింది.వివాహం అనంతరం అన్నవరం వచ్చిన ఆయన వధూవరులతో కలసి సత్యదేవుని వ్రతము ఆచరించి,శ్రీ స్వామివార్ని దర్శించారు.నూతన వధూవరులైన చైర్మెన్ ఐ.వి.రోహిత్ డా.నిఖిత దంపతులను ఆలయ మర్యాదలతో ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వెద ఆశీర్వాదములు అందజేయగా ఈవో వి.త్రినాధరావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును అందజేశారు.

# రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలి



ప్రధాన మంత్రి రైతులనుద్దేశించి చేస్తున్న ప్రసంగాన్ని రైతులకు కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి పరిధిలో గల రైతులకు చూపిస్తున్న బ్యాంకు సిబ్బంది

## ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్ అనిల్ కుమార్

అనంతగిరి : మండలంలోని కాశీపట్నం గ్రామ పంచాయతీ కేంద్రంలో గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి పరిధిలో భారతదేశ ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా రైతులకు స్థానిక బ్రాంచి మేనేజరు సూచనలు, సలహాలు అంద జేశారు. వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, అలాగే వ్యవ సాయ రుణాలకు బ్యాంకులో తీసు కోవడం వల్ల రైతులకు అధిక వడ్డీ భారం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ ఇమంది సురేష్, బిజినెస్ కరస్పాండెంట్ సంజీవ్,బ్యాంక్ సిబ్బంది కొర్ర గురు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం

జిలా యువజన అధ్యక్షులు లాలం రాంబాబు



అచ్యుతాపురం : రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) అన్నారు. శనివారం మండలంలో భోగాపురం సచివాలయంలో గ్రామస్తులకు పింఛన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు.

# కారునాయుడుకు ఘనంగా సంతాపసభ



పరవాడ : గాజువాక అంధ్రభూమి ఇంచార్జి రొంగలి కారునాయుడుకు సంతాపసభ ఘనంగా జరిగింది.ఇటీవలే కారునాయుడు అనారోగ్యము కారణంగా మరణించిన సంగతి విధితమే... ఈయన సంతాపసభ శనివారము మండలకేంద్రమైన పరవాడలో గల బొంకులదిబ్బవీదిలో ఘనంగా జరిగింది. అతిథిలు, ప్రజాప్రతినిదిలు,విలేఖర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పొల్గోనీ కారునాయుడుకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము టెన్త్ క్లాస్ స్నేహితులు, ప్రెస్ క్లబ్ సభ్యులు అయన కుటుంబానికి అర్ధిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, మాజీసర్పంచ్ చుక్క రామునాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు, వెన్నలసన్యాశిరావు, మోటూరు సన్యాశి నాయుడు, బొద్దపు వెంకటరమణ, పైల హరేష్, గండి లోకేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న సమాచార హక్కు చట్టంపై సమావేశం

గొలుగొండ : ప్రజాస్వామ్య పరిరక్షణ సమాచార హక్కు చట్టం పై మార్చి 2వ తేదీన పాయకరావుపేట మండల్ పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు సింహాద్రి రాము, ఎస్ఎస్.రామ్మూర్తి తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత నెల 19, 20 తేదీల్లో విజయవాడ రైల్వే కళాక్షేత్రంలో రాష్ట్ర అధ్యక్షులు కెవి.నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంపై చర్చించడం జరుగుతుందన్నారు.


## డాక్యుమెంట్ పోయినది

లోకులు యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ కర్రి సత్యన్నారాయణరెడ్డి, S/o. వీర్రెడ్డి, డోర్ నెం: 6-50-1-42/2/2, అల్లూరి సీతారామరాజునగర్, సీతమ్మధార, విశాఖపట్నం వాస్తవ్యులు తే 25-02-2020ది కాకినాడ కో-ఆపరేటివ్ బ్యాంకులో డబ్బును విత్‌డ్రా చేయుటకు మరియు వారి అమ్మాయి కర్రి తరుణ తాలుకా దస్తావేజులును Doc.No.8135/2000, Dated 21-9-2000 మరియు 8151/2000 లు xerox తీయించుకొనుటకు బయటకు వచ్చినాడు. సదరు బ్యాంకులో డబ్బులు తీసుకొని xerox షాపుకు వస్తుండగా మార్గమధ్యమంలో తన మిత్రుడు NRI Hospital నుండి ఫోన్ చేసి కొంత ధనం అడుగగా యిచ్చుటకు ఆటోలో వెళ్తుంటే జారి పోయినవి. తన మిత్రునికి డబ్బులు యిచ్చిన పిదన తన దస్తావేజులు పోయాయని గమనించి తిరిగి వెళ్ళి చూడగా అవి దొరకలేదు. కావున లోకులు ఎవరికైననూ సదరు దస్తావేజులు దొరికిన యెడల క్రింద తెలిపిన చిరునామాకు సంప్రదించవలసిందిగా కోరుచున్నాను. దొరికిన వారు మాకు యిచ్చిన యెడల తగిన పారితోషికం యివ్వబడును.

ఇట్లు
S.S.Reddy
D.No.48-3-6
గౌతమి కాంప్లెక్స్
శ్రీనగర్, విశాఖపట్నం.
సెల్ నెం:9440189577
9490563339



IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S.1364/2019

Between:
M/s. Lakshmi Finance,
Rep.by its Special Power of Attorney Holder,
Kondra Anand ... Plaintiff
And:
Pinisetti Swarneswara Jyothi & 2 others ... Defendants

NOTICE

To,
D-1) Pinisetti Swarneswara Jyothi,
W/o.Pinisetti Ganesh,
Hindu, aged 26 Years, D.No.18-279,
Chandranagar, Gopalapatnam,
Near: Ramalayam, Visakhapatnam-530007

D-3) Pinisetti Ganesh,
S/o Sathi Babu,
Hindu, aged 26 years, D.No.18-279,
Chandra nagar, Gopalapatnam,
Near: Ramalayam, Visakhapatnam-530007

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **19-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appea ance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

TULALA VENKATESWARA RAO,
KURUMUJI KOTESWARA RAO,
Advocates,
Kancharapalem,
Visakhapatnam-08
Cell No.9985747149


# సన్‌స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించిన డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి



భీమునిపట్నం : రెండు రోజులు పాటు బ్యాంక్ కాలనీలో ఉన్న సన్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు చేసిన నమూనాలను చూసి ఆనందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా ఉండాలని . సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ 900మంది విద్యార్థులు 225 ప్రాజెక్టులు చేయడానికి చాలా శ్రమించి నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖాధికారి కె.ఎ బాలామణి లు పాల్గొన్నారు. అంతేకాకుండా హోటల్ బ్లిస్ కేటరింగ్, వెగ్గీ రెస్టారెంట్ డైరెక్టర్ లక్ష్మీ లావణ్య లు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి తమ సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సైన్స్ ఫెయిర్ ను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి వాళ్ళ పిల్లల నమూనాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

# ఈనెల 9,10,11వ తేదీలలో 94వ శ్రీ సనాతన జ్ఞానసభలు



భీమునిపట్నం : 94వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ఈనెల 9,10,11తేదీలలో తగరపు వలస పుట్ బాల్ గ్రౌండ్ లో నిర్వహించనున్నట్లు అసంగా నందగిరి స్వామి చెప్పారు. తగరపు వలస యోగా సెంటర్ లో శని వారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళయాల స్వామి వారు 1926లో చిత్తూరు జిల్లాలో ఎర్పేడు గ్రామంలో వ్యాసాశ మమును స్థాపించిన ట్లు చెప్పారు. జాతి, కుల,వర్గ,లింగ బేధం లేకుండా ఆయన అందరికీ దైవ జ్ఞానం ను అందించారని తెలిపారు. ఆశ్రమంలో 500మంది పేద పిల్లలకు ఆశ్రయం ఇచ్చార అన్నారు. ఆయన తరువాత ప్రధమ పీఠాధిపతుల గా విమలానందగిరి స్వాములు, ద్వితీయ పీఠాధిపతులుగా విద్యా నందగిరి స్వామి, తృతీయ పీఠాధిపతులుగా పరిపూర్ణా నందగిరిస్వాములుగా ఉంటూ ఆశ్రమాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు.1926సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ ప్రతీ ఏడాది ఈ జ్ఞాన సభలు జరుగుతున్న వనీ ఈ ఏడాది ఇక్కడ 94వ జ్ఞాన సభలు నిర్వహించచున్నట్లు చెప్పారు. మార్చి8 న సాయంత్రం శోభాయాత్ర జరుగుననీ చెప్పారు. ఈ సభలకు అనేక ప్రాంతాల నుంచి స్వాములు వస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు పూజ్య శ్రీశ్రీశ్రీ పరిపూర్ణా నందగిరి స్వాములు వచ్చి సనాతన వేదాంతంను బోధించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో 150మంది స్వాములు, మాతలు పాల్గొంటారనీ చెప్పారు. దూరప్రాంతం నుంచి వచ్చే భక్తులు విశాఖ రైల్వే స్టేషన్ నుంచి 222 బస్ సౌకర్యం ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, అధికారులు పాల్గొంటారనీ చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో మణికంఠ స్వీట్ షాప్ యజమాని ఆదిమూలం నాగరాజు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు దేముళ్ళు, రాజారావు, స్వీట్ షాప్ యజమాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

**- అగ్నిమాపక అధికారి ఎస్.దిలీప్‌కుమార్**



సబ్బవరం : ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సబ్బవరం అగ్నిమాపక అధికారి ఎస్ .దిలీప్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రావులమ్మపాలెం గ్రామములో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో శనివారం అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సబ్బవరం ఫైర్ స్టేషన్ సిబ్బంది విద్యార్థుల కోసం అగ్ని ప్రమాదాలు సంబంధించి ప్రదర్శనలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్యాస్ సిలిండర్ పై అవగాహన నీటి ప్రమాదాలపై జాగ్రత్తలు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పిల్లలకు, టీచర్లకు డిమోచేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్ఎఫ్ఆర్.చిన్న, కనకరాజు, బెన్వర్, ద్వారకాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలి

**బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్**

విశాఖపట్నం : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని విమర్శించారు. 30 కోట్ల పైగా ఉన్న ఎస్సీ ఎస్టీల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్న ఈ తీర్పును పున పరిశీలన చేయాలని కోరారు. రిజర్వేషన్స్ అనేవి ప్రభుత్వాల బిక్ష కాదని రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. ఆర్టికల్ 12 నుండి 35 వరకు ప్రాథమిక హక్కుల గా పరిగణించి వాటి అమలుపై ప్రభుత్వాలు విఫలమైతే న్యాయస్థానాలు జోక్యం చేసుకునే హక్కు న్యాయస్థానాలు ఉంటుందన్నారు. రిజర్వేషన్లు అనేవి సామాజిక వివక్ష తను రూపుమాపు తాయని, ప్రజల మధ్య అంతరంగాలు తగ్గుతాయి అనే భావనతో ఏర్పాటు చేసినవన్నారు. కనుక రిజర్వేషన్లు సక్రమంగా అమలు అయ్యే విధంగా ప్రభుత్వం న్యాయస్థానాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గురుమూర్తి, పి. రాజేశ్వరరావు గౌరవ అధ్యక్షుడు కళ్యాణ్ రావు, కోశాధికారి పురుషోత్తమరావు, ఉపాధ్యక్షుడు గౌతం బాబు,కర్రి సత్యనారాయణ, మోహన్రావు సహదేవుడు, వెంకటరమణ, కనకరాజు, శ్రీరామ్మూర్తి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్‌మెంట్ జీవితం ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా గడపాలి



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లా దంగా ఆరోగ్యంగా గడపాలని జివియంసి డిప్యూటి కమి షనర్( రెవిన్యూ) ఫణిరామ్ పేర్కొన్నారు. జివియంసి కాన్ఫ ంన్స్ హాలులో శనివారం రిటైరైన 7 మంది ఉద్యోగులకు సన్మానించారు. ఈ సంద ర్భంగా మట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు విధులను సంతృప్తికరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. డిప్యుటి కమిషనర్ ( రెవిన్యూ) ఫణిరామ్ మాట్లాడుతూ జివియంసిలో సుదీర్ఘ కాలంపాటు పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం ఒక అదృ ష్టంగా పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అంద జేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సూపరింటెండెంట్ నరశింగరావు అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో ఎ.ఓ.(అడ్మిన్) ముత్యాలరావు, జివియంసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవీవిరమణ గావించిన డ్రైవర్ ఎ.సోమునాయుడు, శానిటరీ మేస్త్రీ వై.పైడిరాజు రెడ్డి, ఆఫీసు సబార్డినేట్ బి.వి.రమణమూర్తి, పి.హెచ్ వర్కర్లు వడ్డాది మోహనరావు, పరిపిల్లి నరశింహులు, బంగారు చిన్న, వి.ఎర్రినాయుడు లను డిప్యూటి కమిషనర్ (రెవిన్యూ) ఫణిరామ్ సత్కరించారు.

# ప్రశాంతి పాలిటెక్నిక్‌లో ఘనంగా ఫేర్‌వెల్ డే

**నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి**
**బార్క్ రీజినల్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరులు**



అచ్యుతాపురం : మంచి ఉద్యోగ అవకాశాలు రావాలంటే విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని బార్క్ రీజినల్ డైరెక్టర్ డి వెంకటేశ్వరులు అన్నారు . శనివారం స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఫేర్ వెల్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు . ఆధునిక, సాంకేతిక పట్ల విద్యార్థులు దృష్టి సారించాలంటే దానకును గుణంగా విద్యాబోధన జరగాలన్నారు. ఖనిజ సంపద తరిగి పోతుందని , దీనికి ప్రత్యామ్నాయంగా పరిశోధనలు జరుగు తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యా సంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనువాస రావు, ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటరావు, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

# కాపులుప్పాడ డంపింగుయార్డు పనులను వేగవంతం చేయాలి

**- అదనపు కమిషనరు డా.వి.సన్యాసిరావు**



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కాపులుప్పాడ డంపింగు యార్డులో జరుగుతున్న వివిధ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి అదనపు కమిషనరు డా.వి.సన్యాసిరావు అన్నారు. శనివారం తన చాంబర్‌లో కాపులుప్పాడలో జరుగుతున్న ప్రాజెక్టు పనుల ప్రతినిధులతో సమీక్షా సమావేశమ నిర్వహించారు. ఈ సమావేశమలో అదనపు కమిషనరు మాట్లాడుతూ బయో మైనింగు, బయోగ్యాస్, వేస్ట్‌టు ఎనర్జీ, ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ సెంటర్ ప్రాజెక్టు పనులు పురోగతిపై ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించారు. కమిషనరు ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోగా పెండింగులోనున్న ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అదనపు కమిషనర్ అన్నారు. బయోమైనింగు ప్రాజెక్టు చేపట్టిన జిగ్మా ఇంటర్నేషనల్ సంస్థను తక్షణమే పనులు ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ ధ్యేయంతో చెత్తను రతలింపు బయోమైనింగ్, పునర్విభజణ తదితర సాంకేతికపరమైన ప్రాజెక్టు పనులను జివిఎంసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా ఆయా సంస్థలు పనిచేయాలన్నారు. ఈ సంస్థలు చేపట్టిన ప్రాజెక్టు పనులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడం ద్వారా రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పరిశుభ్రనగరాల పోటీలో జివిఎంసి ప్రధమ స్థానం సాధిస్తుందని అదనపు కమిషనరు ఆయా సంస్థల ప్రతినిధులకు వివరించారు. చెత్త విద్యుదుత్పత్తి(వేస్ట్ టు ఎనర్జీ) చేసే ప్రాజెక్టు పనులు చేపట్టిన జిందాల్ సంస్థ ప్రతినిధి స్పందిస్తూ, ఈ ప్రాజెక్టు పనులను 2020 జూలై నెలకు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోస్తామని అదనపు కమిషనరు కు తెలిపారు.అనంతరం ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్-ఎల్.జి శాస్త్రి మాట్లాడుతూ జివిఎంసి పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి విభజన జరిగిన చెత్తను సేకరించి సాంకేతిక పద్ధతిలో చెత్తను తరలిస్తూ నగర ప్రజలకు సేవలను అందిస్తున్నారన్నారు. తద్వారా సేకరించిన చెత్తను పునర్విభజనకు వీలుగా మీరు చేపట్టిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు మరింత మేలైన సేవలను జివిఎంసి అందించగలదని ప్రధానవైద్యాధికారి ఆయా సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిగ్మా ఇంటర్నేషనల్ జిందాల్, వైజాగ్ బయో ఎనర్జీ ప్యూయల్ లిమిటెడ్, ఇండియా యూత్ ఫర్ సొసైటి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరెంట్ షాకుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.46వేలు ఆర్థిక సహాయం అందజేత



పెద్దాపురం : పట్టణంలో ఆగస్టు 10, 2018వతేదీన విద్యుత్ స్తంభం ఎక్కి తీగలు మారుస్తుండగా రెడ్డి ఈశ్వరరావు మృతి చెందారు. మేడిశెట్టి సోమినాయుడు గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే అప్పట్లో సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంఘం ఛైర్మన్ కె.రత్నకుమార్ సుమోటోగా పిటిషన్ దాఖలు చేశారు.

సంబంధిత పోలీసు అధికారులను, రహదారి నిర్మాణం గుత్తేదారుడు, విద్యుత్ శాఖను ప్రతి వాదులుగా చేర్చారు. గుత్తేదారుడు మృతిని కుటుంబానికి రూ.5,00, 000/- మరియు గాయపడిన వ్యక్తికి రూ.50,000లు చెల్లించడం జరిగినది. 30-09-2019 తేదీన ఛైర్మన్ కె.రత్నకుమార్ చేతుల మీదుగా విద్యుత్‌శాఖవారు రూ.5,00, 000లు మృతుని కుటుంబానికి చెల్లించారు.

శనివారం (ఫిబ్రవరి 29తేదీన) గాయపడిన వ్యక్తికి రూ.46,000లు చెక్కును సామర్లకోట విద్యుత్‌శాఖ వారు ఛైర్మన్ కె.రత్నకుమార్ చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది.

## జనగణన నిర్వహణ అధికారులకు అవగాహన

కాకినాడ : 2021 జనగణన సక్రమ నిర్వహణకు అధికారులు అందరూ తప్పనిసరిగా అవగాహణ పెంపొందించుకొవాలని రాష్ట్ర గణాంక శాఖ డైరక్టర్ ఎస్.సత్యన్నారాయణ తెలిపారు. కలెక్టరు కార్యలయంలో విధాన గౌతమీ హాలు నందు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ , అప్డేషన్ ఆఫ్ నేషనల్ పాపులేషన్ రిజిష్టర్ మరియు సెన్సస్ 2021 పై రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఎస్. సత్యనారయణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనభా సేకరణ ముఖ్య ఉద్దేశం, జనభా గణనకు అవలంభించాల్సిన పద్దతులపై కారులు అవగాహణ పెంపొందించుకోవాలన్నారు. జనగణన మరియు ఇళ్ల జాబిత , కుటుంబ సభ్యుల వివరాలు ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సేకరించాలన్నారు. జాతీయ జనభా రిజిష్టర్ లో రాలు నమోదు చేయలన్నారు. జిల్లాలో ఇళ్ల జాబిత, జనగణనకు చార్జ్ ఆఫీసర్స్ , సూపర్ వైజర్లు, ఇన్యూములేటర్లు వారిగ సేకరణను చేపట్టలన్నారు. ఈ సంవత్సరం జనగణనకు మొబైల్ యాప్ ద్వారా సేకరించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జనభా సేకరణ ముఖ్య ఉద్దేశం, జనభా గణనకు అవలంభించాల్సిన పద్దతులపై నేషనల్ మాస్టర్ ట్రైనర్ జివి.చంద్రకళ అంశాల వారిగా అధికారులకు వివరించారు.

# గానంతో మెప్పించిన నారీమణులు



విశాఖపట్నం : మధుర గీతాలు ప్రేక్షకుల్ని ఊహాలోకంలో విహరింప జేశాయి. నారీబేరి ఆధ్వర్యంలో పిఠాపురం కోలనీ కళాభారతి ఆడిటోరియంలో శని వారం సాయంత్రం ఇంద్రధనుస్సు శీర్షికన జరిగిన సినీ సంగీత విభావరి రసహృదయాలను మీటాయి. ప్రముఖ గాయనీమణులు సి.వి.రాజేశ్వరి, కె.భాగ్యలక్ష్మి, శైలజ మీరాజ్‌లు ఆలపించిన లలితభావ నిలయ గీతం సంగీత ప్రియుల మనోఫలకాలపై మధుర సంతకం చేసింది.కె.రాజేంద్రప్రసాద్, భాగ్యలక్ష్మి పాడిన 'నీవు నేను వలచితిని', రమేష్ పట్నాయక్, శైలజామీరాజ్ ఆలపించిన 'ప్రతిదినం నీ దర్శనం', సత్యానందం, సి.వి.రాజేశ్వరి పాడిన 'అనురాగం వలికే', పల్లా బాబ్జీ, శైలజామీరాజ్ కలిసి పాడిన 'నీలిమేఘమా', వి.వి.చారి, భాగ్యలక్ష్మి పాడిన 'నిలువగలేని', కాంతారావు, సి.వి.రాజేశ్వరి పడిన 'మోహన రాగమహా', అయాన్ పాడిన 'వెన్నెలవే వెన్నెలవే' వంటి నిత్యనూతన గీతాలకు ఆడిటోరియంలో చప్పట్లు మార్మోగాయి. నగుమోము చూపించవా, రారా సుందరా లాంటి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సీహెచ్ సోమేష్ కీబోర్డుపైన, ధనుంజయ్, హరివంశీ తబలాల పైన, నాని ప్యాడ్స్ పైన, సి.హెచ్. వి.సత్య నారాయణ కాంగోపైన, నాగు గిటార్‌పైన చక్కటి సంగీత సహకారంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ప్రముఖ వ్యాఖ్యాత భీశెట్టి వెంకటేశ్వరరావు తన గంభీరమైన గళంతో సందర్భోచితమైన చలనచిత్ర విశేషాలు, రసప్ఫోరకమైన సంగతులతో కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా నడిపించారు. ముఖ్య అతిథిగా హాజరైన సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, విశిష్ట అతిథులుగా రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వి.వి.రమణమూర్తి, వైట్ల డెవలపర్స్ అధినేత వైట్ల రామ్మోహనరావు, వివిధ కళాసంఘాల ప్రతినిధులు కొణతాల రాజు, చెన్నా తిరుమలరావు, జె.ఎం.ఆర్. నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

విశేష సంఖ్యలో హాజరైన సంగీత ప్రియులు ప్రేక్షకులతో ఆడిటోరియం కోలాహలంగా మారింది.

## జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించిన పాఠశాల కమీషనర్



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం పాఠశాల కమీషనర్ వి.చిన వీరభద్రుడు సందర్శించారు.ఈయన పాఠశాల పరిసరాలను, పాడైపోయిన తరగతి గదుల కూల్చివేత గురించి ప్రహరి ఆవశ్యకత గురించి ప్రధానోపాధ్యాయుడు ఎవి.రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనము పరిశీలించి గతంలో కంటే ఎక్కువ మంది భోజనము తీసుకోవడాన్ని గమనించి హర్షము వ్యక్తం చేసారు.అలాగే ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులతో ముచ్చటించి ఉత్తీర్ణత శాతంపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిఈవో అబ్రహం,ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయభాస్కర్ స్ధానిక వైసీపీ నాయకులు డీసీసీబి డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా,రవి మాష్టారు,శర్మ పాల్గొన్న ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ టీచర్ నాగరత్నం తయారు చేయించిన పూల బొకేలు పాఠశాల తరపున ఇచ్చారు.

## మార్చి 9 న అప్పన్న డోలోత్సవం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు నిర్వహించే డోలోత్సవం (బొట్టునడిగే పున్నమి) మార్చి 9వతేదీననిర్వహించనున్నట్టు ఆలయ అధికారుల తెలియజేశారు ఉత్సవంలో భాగంగా సింహాద్రి నాధున్ని ఉదయం 7 గం లకు సింహగిర పై నుండి మెట్ల మార్గం గుండా పుష్కరిణీ మండపానికి తీసుకొచ్చి స్వామివారికి ఆలయ వైదిక సిబ్బందిచే డోలోత్సవము వసంతోత్సవము చుర్ణోత్సవము కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్టు అనంతరం స్వామివారి తిరువీధి ఉత్సవం నిర్వహించ నున్నట్టు అధికారులు తెలియజేశారు.

## ఘనంగా అన్నవం దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాడిశెట్టి.రాజా**



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారము శనివారం దేవస్థానంలో సత్యగిరి కొండపైన గల అంజని కళ్యాణ మండపంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాడిశెట్టి.రాజా సమక్షంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు దేవస్థానం ఆలయ వ్యవస్ధాపక కుటుంబ సభ్యుడిగా ఉన్న ఐ.వి.రోహిత్ చైర్మెన్ గా,ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఎక్స్అఫీషియోగా సభ్యునిగా,పాలక మండలి సభ్యులుగా సాధు.దుర్గ,కర్రి.భామిరెడ్డి,కలగ.రామజోగేశ్వరశర్మ,వాసిరెడ్డి.జగన్నాధం,నత్ర.మహేశ్వరి,గాదె.రాజశేఖరారెడ్డి,చిట్టూరి.సావిత్రి,అప్పారి.లక్ష్మి,ముత్యాల.వీరభద్రరావు,మోకా.సూర్యనారాయణ,చాగంటి.వెంకట సూర్యనారాయణ, ములికి.సూర్యావతి,బి.ఆశాలత,కర్రా.వెంకటలక్ష్మి లచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారము అనంతరం వీరంతా శ్రీ స్వామివార్ని దర్శించారు.వీరందరికీ దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.



## టీడీపీ తీర్ధం పుచ్చుకున్న సత్తిబాబు(బాబాయ్)



అన్నవరం.... తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమలాపురం. సత్తిబాబు(బాబాయ్) శనివారం తెలుగుదేశం పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి వరుపుల.రాజా ఆయనకు కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అమలాపురం. సత్తిబాబు (బాబాయ్ )మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ అన్నా కాంటీన్ లను రద్దు నిర్ణయాన్ని నిరసిస్తూ,జగన్ తుగ్లక్ పాలన నచ్చక వరుపుల రాజా సమక్షంలో అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు రాజాల.చిట్టిబాబు,సరమర్ల. మధుబాబు,మెరపల. నర్సయ్య,బండారు.సురేష్ లతో కలసి పార్టీ కండువా వేసుకున్నారు.ఆయన రాకపై స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

## రాజ్యాంగ దిశగా పయనించాలనే : సిద్ధాంతుల కొండబాబు

**నేడు మాలల యుద్ధభేరి**



కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఆనందభారతి మైదానంలో మార్చి1 సాయంత్రం 3గంIIలకు ఆదివారం జరిగే మాలల మహా యుద్ధ భేరిని విజయవంతం చేయాలని ఆంధ్ర మాలమహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు పిలుపునిచ్చారు.శనివారం ఆంధ్ర మాలమహానాడు నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రమాల మహానాడు తృతీయవార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభలో రాజ్యాధికారం దిశగా పయనించాలని ప్రతి దళితునికి ప్రభుత్వ ఉద్యోగం,జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు అమలు చేయాలని , హక్కుల కోసం,పోరాటం తదితర అంశాలపై ఈసభలో పలువురు జాతీయ నాయకులు మాట్లాతారాన్నరు.అనంతరంరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతందన్నారు. తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకొని సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలన్నారు.రాజ్యాంగంను రద్దు చేసే కుట్రలను కేంద్రం చేస్తుందని ఎస్సీ రిజర్వేషన్లు జనాభా అనుగుణంగా 20 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు.భూమిలేని నిరుపేద దళిత గిరిజన కుటుంబాలకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి, ఉద్యోగం కల్పించాలన్నారు జీవో నెంబర్ 25 మరియు జీవో నెంబర్ 100లను వెంటనే రద్దు చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లపై సుప్రీం తీర్పును సమీక్షించాలని డిమాండ్ చేశారు.మార్చి 1 ఆదివారం భారీ ఇంద్రపాలెం నుండి ర్యాలీగా ఆనందభారతి గ్రౌండ్స్ చేరుకొని యుద్ధభేరి సభను నిర్వహిస్తున్నామని ఈ సభకు రాజ్యాంగ పరిరక్షణ వాదులు, అంబేద్కర్ వాదులు,మేధావులు, మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ కార్యదర్శి యాదల అబ్బులు,జైభీమ్ సైనిక్ వ్యవస్థాప రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శివకుమార్ ,నాగభూషణం, వెంకటస్వామి, యడ్ల కృష్ణ,సురేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఆర్మ్మాడు రిజర్వ్ పోలీసుల ముగింపు తరగతులు



విశాఖపట్నం: జిల్లా ఆర్మ్మాడు రిజర్వ్ పోలీసుల పునశ్చరణ తరగతులు ముగింపు సందర్భంగా కైలాసగిరి పోలీస్ మైదానం నందు అజితా వేజెండ్ల ఐపీఎస్., అదనపు ఎస్.పి (పరిపాలన)కి జిల్లా ఆర్మ్మాడు రిజర్వ్ పోలీసులు గౌరవ వందనం చేశారు.

ప్రతి సంవత్సరం రిజర్వు సిబ్బందికి 15 రోజుల పాటు ఈ సందర్భంగా ఈ క్రింద శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ శిక్షణలో డ్రిల్, ఫైరింగ్ ప్రాక్టీసు, గార్డ్, సెంట్రీ డ్యూటీ, సెక్యూరిటీ, వివిధ రకాల ఎస్కార్ట్ డ్యూటీల తరగతులు ఉంటాయి మరియు చట్టాలు పై అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి.నరసింహం (బ్యాండ్ మాస్టర్) పదవి విరమణ సందర్భంగా అధికారులు సిబ్బంది దుస్సలువ తో దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బి. అచ్యుతరావు అదనపు ఎస్పీ (క్రైమ్స్), ఆర్.పి.ఎల్. శాంతి కుమార్ డీఎస్పీ ఏ.అర్., ఇన్స్పెక్టర్ లు పీ. నాగేశ్వర రావు, జీ.వి. రమణ, ఏ. వెంకట రావు, రామారావు, ప్రదీప్, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## జలాలను కలుషితం చేయరాదు డిటిసి ప్రతాప్



కాకినాడ/పిఠాపురం: ప్రాణాధార మైన జలాన్ని కలుషితం చేయరాదని తూర్పుగోదావరిజిల్లా ఉపరవాణా కమిషనర్ సిహెచ్ ప్రతాప్ అన్నారు. అజీమా జహరమ్మ సేవాసంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కూలింగ్ ఆర్వోవాటర్ ప్లాంట్ను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా,వారి సోదరుడు అహ్మద్ ఆలీ షా,డిటిసి.సి.హెచ్.ప్రతాప్,సీనియర్ మోటార్ వెమికల్ ఇన్స్పెక్టర్ జివి.నరసింహా రావు,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సూర్యకుమారి,డా.విజయ్శేఖర్,కుటుంబ సభ్యులు ఆర్వోప్లాంట్ ఆవిష్కరణలు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా మాట్లాడుతూ పంచభూతాలలో ఒకటి అయిన నీటిని వృధా చేయరాదన్నారు.నీటి నిల్వల పరిరక్షణకు ఇంకుడు గుంటలు త్రవ్వుటమేకాకుండా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ500 మంది రోగులకువారి సహాయకులకు ఆర్వోవాటర్ ప్లాంట్ ద్వారా చక్కటి నీటిని త్రాగుతూ ఆరోగ్యం కాపాడుకోవచ్చునని అన్నారు.

అజిమా జహరామ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ అలీషా మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ కోరిక ప్రకారం ఆర్వో ప్లాంట్ను ఏర్పాటు చేశామని దీని నిర్వహణ బాధ్యత కూడా తామే చూస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా,కబీర్ షా, ఖలీల్ షా,అల్లావరపు నగేష్,రేఖా ప్రకాష్,పేరురిసూరిబాబు, సానాబోయిన కృష్ణ కుమార్ ఆసుపత్రి సిబ్బంది మరియు పీఠం సభ్యులు పాల్గొన్నారు

## త్వరలో సన్నబియ్యం పంపిణీ : ఎమ్మెల్యే ద్వారంపూడి



కాకినాడ : పేదలకు సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని,త్వరలో కార్యరూపం దాల్చుతుందని కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి అన్నారు.పౌర సరఫరాల విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన బియ్యంకార్డుల పంపిణీ స్థానిక ఏఎంజి పాఠశాలలో శనివారం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ నిరుపేదలు లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి దృఢమైన పట్టుదలతో ముందుకు వెడుతున్నారని,అందులో భాగంగానే బియ్యం కార్డులను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. త్వరలో సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.లబ్దిదారులకు కార్డులను అందజేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్వో సతీష్, వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, ఫ్రూటి కుమార్,అర్బన్ తాహాశీల్దారు,పలువురు అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మరోసారి మెరిసిన షెఫాలీ.. ఇండియా గ్రాండ్ విక్టరీ



మెల్బోర్న్: మహిళల టీ-20 వరల్డ్కప్లో భారత జట్టు అప్రతిహత విజయాలతో దూసుకెళ్తోంది. ఇవాళ జంక్షన్ ఓవల్ మైదానంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో ఇండియా మరో 5.2 ఓవర్లు మిగిలుండగానే 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు.. షెఫాలి వర్మ(34 బంతుల్లో 47: 7 ఫోర్లు, 1 సిక్సర్), స్మృతి మందాన(17) తొలి వికెట్కు 34 పరుగులు జోడించారు. ప్రబోధని బౌలింగ్లో భారీ షాట్ ఆడబోయిన స్మృతి.. కవిషాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్(15) షెఫాలీకి చక్కటి సహకారాన్ని అందించింది. రెండు బౌండరీలు, ఓ సిక్సర్ బాది.. లయ అందుకున్న హర్మన్ను సిరివర్దనే పెవిలియన్కు పంపించింది. టోర్నీలో తన దూకుడైన ఆటతో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్న షెఫాలీ రనౌట్ అయింది. జెమీమా రోడ్రిగేజ్ లేని పరుగుకోసం ప్రయత్నించి.. షెఫాలీ వర్మ ఔటవ్వడానికి కారణమైంది. అప్పటికే ఇండియా విజయం ఖాయమవడంతో.. జెమీమా(15 నాటౌట్), దీప్తి శర్మ(15 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశారు. శ్రీలంక బౌలర్లలో ప్రబోధనీ, సిరివర్ధనే తలో వికెట్ తీశారు. ఇండియా గ్రాండ్ విక్టరీ..

**అదరగొట్టిన రాధా.. లంక 113 ఆలౌట్**

మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన లంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి, 113 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు(33), కవిషా దిల్హారి(25 నాటౌట్) మాత్రమే రాణించారు. మిగితా బ్యాట్స్వుమెన్ వెంటవెంటనే పెవిలియన్ చేరారు. లంక బ్యాట్స్వుమెన్ను కట్టడి చేయడంలో భారత బౌలర్లు విజయవంతమయ్యారు. 4 వికెట్లు తీసి, ఇండియా విజయంలో కీలకపాత్ర వహించిన స్పిన్నర్ రాధా యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యింది. తాజా విజయంతో భారత్ 4 విజయాలతో 8 పాయింట్లు సాధించి, పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్లో నిలిచింది.



### మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎయిర్ పోర్ట్‌లో అడ్డుకున్న కేసులో

# హైకోర్టు ఆదేశాలననుసరించి 54 మందిపై కేసు నమోదు

**ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్ వద్ద హైడ్రామా .. జే .టి .రామరావును రిమాండ్‌కు తరలింపు**

**వైసీపీ నాయకురాలు కృపాజ్యోతి స్టేషన్ బైల్‌పై విడుదల .. నాటకీయంగా సాగిన ఎయిర్ పోర్ట్ ఘటన**



విశాఖ క్రైం/ కంచరపాలెం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఉదయం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర నిర్వహించేందుకు వచ్చిన చంద్రబాబు నాయుడు కాన్వాయిని అడ్డుకున్నందుకు అలాగే కాన్వాయిపై చెప్పు లు , టమాటలు , గుడ్లు విసిరిన వైసీపీ నాయకులు 32 మంది, అలాగే 20 మంది టీడీపి నాయకులతో పాటుగా ఎయిర్ పోర్ట్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ప్రజాసంఘాల నాయకుడు జే .టి .రామరావుతో పాటుగా వైసీపీ మహిళా నాయకురాలు ఎన్ . కృపా జ్యోతిపై కేసులు నమోదు చేసినట్లు ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపారు . ఈమేరకు హైకోర్టు ఆదేశాలననుసరించి 46, 47, 48 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు . అందులో భాగంగా ప్రజాసంఘాల నాయకుడు జే .టి .రామరావుతో పాటుగా వైసీపీ మహిళా నాయకురాలు ఎన్ . కృపా జ్యోతి విశాలాక్షి నగర్‌లో అదుపులోకి తీసుకొని శనివారం మధ్యాహ్నం స్టేషనుకు తరలించారు . కాగా కేసు నమోదైన వారిలో వైసీపి, టీడీపి ముఖ్య నాయకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు .

**ఎయిర్‌పోర్ట్ పోలీసు స్టేషన్ వద్ద హైడ్రామా .....**

ఇదిలా ఉండగా ఎయిర్ పోర్ట్‌లో గురువారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ అడ్డుకున్న ఘటనలో పోలీస్ విధులకు అటంకం కల్పించడమే కాక తనపై దురుసుగా ప్రవర్తించారని ఎయిర్‌పోర్ట్ పోలీసు స్టేషన్ ఎస్ .ఐ సునిత ఫిర్యాదు మేరకు నల్లారి కృపా జ్యోతిని మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండుకు తరలిస్తారని విషయం తెలుసుకున్న తూర్పు నియోజక వర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మలతోపాటు మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్‌కు చేరుకొని కేసును ఉపసంహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మొదట మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో నల్లారి కృపా జ్యోతి, అలాగే ప్రజాసంఘాల నాయకుడు జే .టి .రామరావుని అదుపులోకి తీసుకున్న ఎయిర్ పోర్ట్ పోలీసులు ముందుగా రామరావుపై 427 / 283 ఆర్ డబ్ల్యు 34 ఐ .పి.సి సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరిలించారు .

కొంత సేపటి తర్వాత నల్లారి కృపా జ్యోతిని 353 , 332 , 509 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసిన ఎయిర్ పోర్ట్ పోలీసులు తిరిగి రాత్రి సమయం కావడంతో కృపా జ్యోతికి స్టేషన్ నోటిస్ 41 స్టేషన్ బెయిల్ పై విడుదల చేశారు.



మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్‌లో హోండా కంపినీ వారి యాక్టివ 6జి స్కూటీని ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, హంసా హోండా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. సత్యనారాయణ రాజు ఏక్టివా 6జి స్కూటీని నగర వాసులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో బెహారా భాస్కర రావు, కిరణ్ రాజు, సతీష్ వర్మ, జి.వి.రమణా రెడ్డి, గుడ్ల భాస్కర్ రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదవండి .. చదివించండి
విజయభాను

# గీతం ఫార్మశీ విద్యార్థుల శాస్త్ర, సాంస్కృతిక ఉత్సవం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ విద్యార్థుల శాస్త్ర, సాంస్కృతిక ఉత్సవం “ఎలిక్సిర్-2020” వందలాది మంది విద్యార్థుల సమక్షంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవానికి దివీస్ లేబొరేటరీస్ డైరెక్టర్ దివి మధుసుధనరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ రంగంలో పర్యావరణానికి, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ఫార్మశీని కెరీర్‌గా ఎంచుకున్నప్పుడే భవిష్యత్‌పై స్పష్టత ఉండాలన్నారు. వృత్తి నిపుణులుగా రాణించాలంటే ఫార్మశీ రంగానికి సంబంధించిన ప్రతి అంశాన్ని లోతుగా అధ్యనం చేయాలని సూచించారు.

ఔషధ తనిఖీ అధికారిణి డి.సునీతా మాట్లాడుతూ దేశం ఔషధ రంగంలో పేరు పొందినప్పటికి ఫార్మశీ పూర్తిచేసిన వారికి పరిమితంగానే ఉపాధి లభిస్తోందని, దీనికి కారణం విద్యార్థులకు తాము నేర్చుకున్న అంశాలపై సరిఅయిన పట్టు లేకపోవడమే అన్నారు. ఔషధ రంగంలో పరిశోధనకు అవసరమైన పరిజ్ఞానంతో పాటు మేధోహక్కులపై, పేటెంట్ చట్టాలపై ఫార్మశీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫార్మశీలో ప్రాధమిక సూత్రాలను మరిచిపోకుండా ఎప్పటికప్పుడు మననం చేసుకోవాలని సూచించారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి మాట్లాడుతూ ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలకు విస్తృత అవకాశం ఉందని తెలిపారు. గీతంలో జరుగుతున్న ఔషధ పరిశోధనలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ బహుమతులను అందజేశారు.

సాయంత్రం బాలయోగి కళావేదికపై జరిగిన సాంస్కృతిక వేడుకలలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్యాలు, బృందగానాలు, ఫ్యాషన్ షోతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ప్రముఖ సినీ నేపద్య గాయనీ యు. సునీత, గాయకుడు కృష్ణ చైతన్య బృందం తమ పాటలతో యువతలో ఉత్సాహన్ని నింపారు.




## విశాఖ విమానాశ్రయంలో బంగారం పట్టివేత ..



కంచరపాలెం : విశాఖ విమానాశ్రయంలో రూ 51.50 లక్షల విలువైన బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరినీ కస్టమస్ అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి నూరుల్ హుడా మరియు రఫకాత్ అలీ దుబాయ్ నుండి వచ్చారు. ఎటువంటి బిల్లులు లేకుండానే కార్గో కొరియర్ ద్వారా 1166 గ్రాముల బంగారు ఆభరణాలను( 10 గోల్డ్ బిస్కట్ లు ) నూరుల్ హుడా మరియు రఫకాత్ అలీ దుబాయ్ నుండి వచ్చారు. ఈ మేరకు విశాఖ విమానాశ్రయము కు తరలిస్తున్నట్లు తెలిపారు. పన్నులు ఎగ్గొట్టి బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, నగరంలోని పలు బంగారు దుకాణాల్లో సరఫరా చేస్తున్నట్లు సమాచారం .కాగా పట్టుబడ్డ బంగారం విలువ సుమారు రూ. 50 నుండి 60 లక్షలు పైగా ఉంటుందని, అలాగే వారి వద్ద నుంచి కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు సబ్బందిత ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్ మరియు కస్టమ్స్ అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు సబ్బందిత అధికారులు ఇరువురిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# ప్రకృతి ప్రసాదించిన వరం అరకు





మొదటి పేజీ తరువాయి

అవగాహన లేకపోవడం మూలంగా ఆశించిన మేరకు అభివృద్ధి సాధించలేకపోతున్నారని అన్నారు. మూవీతో పాటు ముఖ్యంగా టూరిజం డిపార్ట్‌మెంట్‌లో మీరు ఇక్కడ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను అందరికీ తెలియజేసి పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేందుకు ఉత్సవాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి చెందుతూ ఇక్కడ అందరికీ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వాటర్ ఫాల్స్ ఉన్నాయి, ఇలా అనేక పర్యాటక ప్రాంతాల చారిత్రక ప్రదేశాలు చాలా ఉన్నాయని వాటన్నిటినీ కలుపుతూ టూరిజం రూట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టూరిజం ద్వారా అభివృద్ధి జరిగే విధానాన్ని





వివరించారు. పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలు గిరిజనుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతాయని చెప్పారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అరకు ఉత్సవ్ లో ఏర్పాటుచేసిన స్టాల్స్‌లో సామ బియ్యం, చోడి అంబలి, పనసకాయ వంటకాలు, గుమ్మడి కూర సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. గిరిజనులు సాంప్రదాయకంగా ఉపయోగించే తిరగలి, రోకలి, నాగలి, అడ్డాకులతో తయారైన సామాగ్రి గిరిజన ప్రాంత సంస్కృతిని తెలియజేశాయి. పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన దింసా, తదితర గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి.

అరకు ఉత్సవాల్లో శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, భాగ్యలక్ష్మి, తిప్పల నాగిరెడ్డి, ఎపిటిడిసి యండీ ప్రవీణ్ కుమార్, ఐటిడిఎ పీఓ డికె బాలాజీ, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, పర్యాటక శాఖ అధికారులు రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అరకు ఉత్సవాలు తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com